# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



7

# బాపట్ల జిల్లా వార్తలు

బుధవారం 1 జనవరి 2025




## సామాన్యుడిలా.. సీఎం


### పరదాలు కట్టలేదు.. నిర్బంధాలు లేవు

యలమందల గ్రామానికి మంగళవారం సీఎం చంద్రబాబు వచ్చారు. అయినా.. గ్రామంలో అసాధారణ భద్రత లేదు. పోలీసులు హడావుడి చేయలేదు. అధికారులు, నేతల హడావుడి లేదు. బారికేడ్లు లేవు. పరదాలు కట్టలేదు. ముందస్తు అరెస్టులు లేవు, గృహ నిర్బంధాలు లేవు. ఎక్కడా చెట్లను నరకలేదు. సామాన్యుడిలా ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామంలో పర్యటించారు. లబ్ధిదారుల ఇళ్లకు నడుచుకుంటూ వెళ్లారు. లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించారు. వారి మంచి చెడు తెలుసుకున్నారు. వారి భవిష్యత్‌కు భరోసా ఇచ్చారు. పింఛన్ నగదును స్వయంగా అందజేసి వారి గుండెల్లో ఆనందాన్ని నింపారు. మొత్తంమీద గ్రామ వీధుల్లో పర్యటిస్తూ కనిపించినవారిని పలకరిస్తూ అచ్చం ఆ గ్రామపెద్దలా ఊర్లో ముఖ్యమంత్రి పర్యటించారు. మహిళలు అబ్బురపడ్డారు. యువతీయువకులు చంద్రబాబుతో ఫొటోలు తీసుకున్నారు. కొందరు సెల్ఫీలు తీసుకుని మురిసిపోయారు. గ్రామంలోని రామాలయానికి వెళ్లి పూజలు చేశారు. ముఖ్యమంత్రి తమ వీధిలోకి వచ్చి తమను స్వయంగా పలకించడంతో గ్రామస్తులు ఆనందంలో మునిగిపోయారు.

## పాలనను.. పట్టాలెక్కిస్తున్నాం



కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో చంద్రబాబుకి ఆశీస్సులు అందజేస్తున్న అర్చకులు



- గత ఐదేళ్లలో అంతటా దోపిడీ.. విధ్వంసం
- ఎన్డీఏ పాలనలో రైతులకు అన్నీ మంచిరోజులే
- పేదల జీవితాల్లో వెలుగులతోనే నిజమైన సంక్షేమం
- యలమందలలో సాదాసీదాగా చంద్రబాబు పర్యటన
- పిడుగురాళ్ల వైద్య కళాశాలను వచ్చే ఏడాది ప్రారంభిస్తాం


యలమందల(నరసరావుపేట), డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ల వైసీపీ పాలనంతా అరాచకం.. విధ్వంసం.. అక్రమాలే. ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయం. ముఖ్యమంత్రి వస్తున్నా రంటే చెట్లు కొట్టేసి, పరదాలు కట్టి, జనాన్ని బలవంతంగా తరలించారు. జీవితంలో ఎప్పుడూ చూడని విధ్వంసం ఐదేళ్లలో చూశాను. అన్ని వ్యవస్థలను దోపిడీ చేసి ధ్వంసం చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను దారి మళ్లించేశారు. ఇలా రాష్ట్రంలో గాడి తప్పిపోయిన పాలనను పునరుద్ధరిస్తున్నాను. ఆరు నెలలుగా పాలనను పట్టాలెక్కిస్తున్నాను.. అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలి పారు. జనవరి నెల పింఛన్‌ను ఒకరోజు ముందుగా మంగళవారం ముఖ్య మంత్రి స్వయంగా పంపిణీ చేసేందుకు పల్నాడు జిల్లా నరసరా వుపేట నియోజకవర్గంలోని యలమందల గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని రామాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక.. పేదల సేవలో.. కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలతో రాష్ట్రం నష్టపోయిన విధానం గురించి వివరించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమన్నారు. గడి చిన ఐదేళ్లలో ప్రజలు ఇళ్ల నుంచి స్వేచ్ఛగా బయటకు వచ్చే పరిస్థితులు కూడా లేవన్నారు. గత సీఎం జగన్‌లా కాకుండా తాను సాదాసీదాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు చూసుకోవడమే తన బాధ్యతన్నారు. పేదరికం లేని సమాజం స్థాపించా లని, కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకుని వృద్ధిలోకి తీసుకురా వాలన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తున్నామన్నారు. అధికారంలోకి రాగానే చెత్తపై పన్నును రద్దు చేశామని, చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తివేశామన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే బాధ్యత తీసుకు న్నట్లు చెప్పారు. గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టేం దుకు కఠిన చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఎన్డీఏ పాలనలో రైతులకు అన్నీ మంచిరోజు లేనని చెప్పారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బు వేస్తున్నా మన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు ఎలాంటి

(మిగతా 10వ పేజీలో)













## సరికొత్త.. కాంతులు

- అంతటా నూతన సందడి
- 2024కు వీడ్కోలు.. 2025కు స్వాగతం
- పోలీసుల తనిఖీలు.. ఎక్కడికక్కడ డ్రంకెన్‌డ్రైవ్
- అర్ధరాత్రి చర్చలు, ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు

10






### రైతులను ఇబ్బందులకు గురిచేస్తే

## సహించేదిలేదు

తెనాలి మార్కెట్ యార్డు వద్ద ఎరువుల విక్రయాలను పరిశీలించిన మంత్రి నాదెండ్ల మనోహర్

8

### కొత్త రైల్వే టైంటేబుల్

## పలు రైళ్ల సమయ పట్టికల్లో మార్పు










## సీఐలకు తీపి కబురు

- పలువురికి డీఎస్పీలుగా ఉద్యోగోన్నతి
- జాబితా సిద్ధం చేసిన డీజీపీ కార్యాలయం

10

### కొత్త రైల్వే టైంటేబుల్‌లో
## పలు రైళ్ల సమయ పట్టికల్లో మార్పు

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): 2025 నూతన సంవత్సరం ప్రారంభ రోజైన జనవరి 1వ తేదీ నుంచి గుంటూరు డివిజన్‌లో ప్రయాణించే పలు రైళ్ల సమయాలను రైల్వే శాఖ మార్పు చేసింది. రైలు నంబరు 12734- లింగంపల్లి - తిరుపతి నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ ఇక నుంచి గుంటూరుకు రాత్రి 10.45 గంటలకు వచ్చి 10.55కి బయలుదేరుతుంది. లింగంపల్లి - విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (12796) వేగాన్ని పెంచారు. దీని వలన ఈ రైలు ఉదయం 9.10కి గుంటూరుకు వచ్చి 9.12 గంటలకు బయలుదేరుతుంది. ధర్మవరం- మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ (17216) వేకువజామున 4.20 గంటలకు వచ్చి 4.25కి, యశ్వంత్‌పూర్ - పూరీ వీక్లీ ఎక్స్‌ప్రెస్ (22884) ఆదివారం ఉదయం 11.10 గంటలకు వచ్చి 11.15కి, యశ్వంత్‌పూర్ - హౌరా వీక్లీ ఎక్స్‌ప్రెస్ (22832) సాయంత్రం 4.30 గంటలకు వచ్చి 4.35కి బయలు దేరుతుంది. ఇక నుంచి తిరుపతి - సికింద్రాబాద్ (20702) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రాత్రి 7.40 గంటలకు వచ్చి 7.45కి, భువనేశ్వర్ - బెంగళూరు సిటీ (18463 ) ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రాత్రి 8.30 గంట లకు వచ్చి 8.35కి, నంబరు.వాస్కోడిగామ - షాలిమార్ ( 18048) అమరావతి ఎక్స్ ప్రెస్ రాత్రి 8.20 గంటలకు వచ్చి 8.25కి, రేపల్లె - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ ((17646) ఉదయం 8.45కి వచ్చి 8.50కి, సికింద్రాబాద్ - రేపల్లె ఎక్స్‌ప్రెస్ (17645) సాయంత్రం 6.30 గంటలకు వచ్చి 6.35కి, కాచిగూడ - రేపల్లె ఎక్స్‌ప్రెస్(17625) వేకువజామున 4.05 గంటలకు వచ్చి 4.10కి, నాగర్‌సోల్ - నరసపూర్ బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ (17232) వేకువ జామున 5.05 గంటలకు వచ్చి 5.10కి, సికింద్రాబాద్ - తిరువనంత పురం శబరి ఎక్స్‌ప్రెస్(17230) సాయంత్రం 4.50 గంటలకు వచ్చి 5.00కి, యశ్వంత్ పూర్ - మచిలీపట్నం ( 17212) కొండవీడు ట్రైవీక్లీ ఎక్స్‌ప్రెస్ గుంటూరుకు వేకువ జామున 3.20 గంటలకు వచ్చి 3.25కి బయలుదేరి వెళతాయి.

### అక్రిడిటేషన్‌ల కాల పరిమితి మరో రెండు నెలలు పొడిగింపు

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులకు ప్రభుత్వం మం జూరు చేసిన అక్రిడిటేషన్‌ల కాల పరిమితిని ఫిబ్రవరి 28 వరకు పొడి గించి నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ గుంటూరు డీడీ అబ్దుల్ రఫీక్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో అక్రి డిటేషన్‌లు పొంది ఆయా మీడియా సంస్థల్లో ప్రస్తుతం పనిచేస్తున్న పాత్రికేయుల పేర్లతో కూడిన తాజా జాబితాను మీడియా సంస్థలు 2025 జనవరి రెండో తేదీన సాయంత్రం 5 గంటలలోగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ గుం టూరు బ్రాడీపేటలోని కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఆ జాబితాను కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్ ఆమోదంతో రీజనల్ మేనేజర్, ప్రజారవాణా, గుంటూరు వారికి బస్సు పాసుల పొడిగింపునకు, అక్రి డిటేషన్ కార్డులపై స్టిక్కర్ అంటించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డాక్టర్ లావు రత్తయ్య తదితరులు

### 4న విజ్ఞాన్స్ వర్సిటీలో అభ్యుదయ రైతులకు పురస్కారాలు

గుంటూరు(విద్య),డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం వడ్ల మూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఈ నెల 4న విజ్ఞాన్ యూనివర్సిటీ, రైతు నేస్తం ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు 'అభ్యుదయ రైతుల పురస్కారాలు 2025' పేరుతో సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ విష యాన్ని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 'అభ్యుదయ రైతుల పురస్కారాలు 2025' వాల్ పోస్టర్లను విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవ రాయలు, రైతునేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ వ్యవసాయ సంచాలకులు ఎస్. ఢిల్లీ రావు హాజరుకానున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లో వ్యవసాయ రంగంలో విశేషంగా దిగుబడి సాధిస్తున్న ప్రతిభావంతులైన 250 మంది అభ్యుదయ రైతు దంపతులను ఎంపిక చేసి సంక్రాంతి సంబరాల్లో పురస్కారాలు అందజేస్తారని తెలిపారు.

# రైతులను ఇబ్బందికి గురిచేస్తే సహించం : మంత్రి నాదెండ్ల

- మార్కెట్ యార్డు వద్ద ఎరువుల విక్రయాలను పరిశీలించిన మంత్రి
- సకాలంలో ఎరువులు ఇవ్వడంలేదన్న రైతులు
- అధికారులపై నాదెండ్ల ఆగ్రహం

తెనాలి రూరల్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): సాగుకు అవసరమైన ఎరువుల పంపిణీ విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఎరువుల కోసం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంగళవారం 'ఆంధ్రజ్యోతి'లో వెలువడిన 'ఎరువుల కోసం రైతన్నల ఇక్కట్లు'అనే కథనంపై మంత్రి మనోహర్ స్పందించారు. అదే రోజు పట్టణంలోని మార్కెట్ యార్డు గోదాములో జిల్లా కో ఆప రేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో విక్రయాలు జరుపుతున్న కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అప్పటికే రైతులు ఎరువుల కోసం ఎదురుచూస్తున్న తీరును గమనించి వారితో మాట్లాడారు. తాము మూడు రోజులుగా తిరుగుతున్నామని అధికారులు తమపై విరుచుకుపడుతున్నారే తప్ప ఎరువులు అందించడంలేదని వాపోయారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ గోదాము వద్ద పడిగాపులు కాస్తున్నామని వివరించారు. దీంతో



ఎరువుల కోసం పడిగాపులు తప్పడంలేదని మంత్రికి తెలుపుతున్న రైతులు

అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలను ఇబ్బందులు పెడితే ఈ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మంత్రి దగ్గరుండి రైతులతో బయోమెట్రిక్ ద్వారా ఎరువులు కొనుగోలుకు వేలు పెట్టించి వివరాలు నమోదు చేయించారు. స్టాక్ పాయింట్ రికార్డులో అందుబాటులో ఉన్న ఎరువులను పరిశీలించారు. కేంద్రంలో ఒక్కరే సిబ్బంది ఉంటాన్ని గుర్తించి మరొకరు ఎక్కడ అంటూ ప్రశ్నించారు. అతడు అక్కడ లేకపోవడంతో ఫోన్ ద్వారా సంప్రదించి తనతో మాట్లాడించాలని అధికారులను ఆదేశించారు. ఎంత సేపటికి అందుబాటులోకి రాకపోవడంతో మెమో జారీచేయాలన్నారు. మార్కెడ్ యార్డు సెక్రటరీని పర్యవేక్షించాల్సిన సిబ్బంది ఏమయ్యారని నిలదీశారు. ఏడీఏ ఉషారాణి, ఏవో ప్రేమసాగర్‌లను ఎరువులు, పురుగుమందుల ప్రైవేట్ వ్యాపారులు ఎమ్మార్పీ నిబంధనలు పాటించకుండా స్టాక్ బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. మరో మారు ఇటువంటి ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేదే లేదని హెచ్చరించారు. అనంతరం మీడి యాతో మంత్రి మనోహర్ మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన కథనం చూసి చూసి మార్కెట్ యార్డుకు వచ్చినట్లు చెప్పారు. గత ప్రభుత్వం రైతులను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందని కూటమి ప్రభుత్వం వచ్చాక వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అనేక విధాలుగా కృషి చేస్తున్నామన్నారు. ఇకపై రైతులకు ఎరు వుల విషయంలో ఎక్కడా కూడా పొరపాటు జరగకుండా బాధ్యత తీసుకుంటామన్నారు. నందివెలుగులో కూడా ఎరువులు విక్రయాలకు ఏర్పాట్లు చేశామని తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే రెవెన్యూ గ్రామసభలు



గ్రామంలో రైతుల నుండి భూ సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ నాగలక్ష్మి

తెనాలి రూరల్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ఎన్నో ఎళ్లుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలను నిర్వహిస్తోందని గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చెప్పారు. మండలంలోని బుర్రిపాలెంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామసభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తెలుసుకుని వారి నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూశాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి గ్రామసభలు నిర్వహిస్తున్నా మన్నారు. అందుకు గానూ జిల్లాలో 18 మండలాల్లో 222 గ్రామాల్లో రైతు సదస్సుల ద్వారా ఆయా గ్రామాల్లో అన్నదాతలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకూ జరిగిన సదస్సుల ద్వారా 3452 అర్జీలు వచ్చాయని వాటిని కూడా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. సబ్ కలెక్టర్ సంజనాసిన్హా, ఇండిపెండెంట్ చార్జ్ తహసీల్దార్ పవార్ స్వాప్నిల్ జగన్నాథ్, తహసీల్దార్ గోపాలకృష్ణ, ప్రెసిడెంట్ పరుచూరి విజయలక్ష్మి పాల్గొన్నారు.

### పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్

మండలంలోని బుర్రిపాలెంలో కలెక్టర్ నాగలక్ష్మి పింఛన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకే నేరుగా కలెక్టర్ వెళ్లి వారికి పింఛన్ సొమ్మును అందించారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పింఛన్ల పంపిణీపై ఆమె పలువురి నుండి వివరాలు సేకరించి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్పంచ్ పరుచూరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### బుర్రిపాలెంలో రెవెన్యూ సదస్సుకు 16

బుర్రిపాలెంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామసభకు 16 అర్జీలు అందినట్లు తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ తెలిపారు. అందులో రెవెన్యూ సమస్యలకు సంబం ధించి రెండు అర్జీలు రాగా, మిగిలినవి రేషన్ కార్డులు మొదలైన వాటికి సంబంధించినని తెలిపారు.

### రైతుల ఒత్తిడిని పరిష్కరించే బాధ్యత శాస్త్రవేత్తలదే

- వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్



రాజశేఖర్‌ను సన్మానిస్తున్న వీసీ శారద జయలక్ష్మి, పరిశోధనా సంచాలకులు డాక్టర్ పీవీ సత్యనారాయణ

గుంటూరు సిటీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న ఒత్తిడిని పరిష్కరించే బాధ్యత శాస్త్రవేత్తలు, పరిశోధకులదేనని వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ బుడితి రాజశేఖర్ అన్నారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలోని కృష్ణ ఆడిటోరియంలో మంగళవారం జరిగిన విద్యార్థులు, శాస్త్రవేత్తల చర్చ గోష్ఠి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ రామచంద్రరావు అధ్యక్షత వహించారు. రాజశేఖర్ మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు ఆచరిస్తున్న పాతపద్ధతులను వీడుతూ కొత్త పద్ధతులను ప్రోత్సహించే విధంగా ప్రణాళికలను రూపొం దించాలని శాస్త్రవేత్తలను కోరారు. వీసీ శారద జయలక్ష్మి మాట్లాడుతూ రాజశేఖర్ ఐఏఎస్‌గా ముప్పై రెండేళ్లపాటు వివిధ శాఖలలో పనిచేసి పలు నూతన పథకాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. వెనుకబడిన జిల్లాలో మహిళల ఆర్థికాభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేప ట్టారని అన్నారు. ఈ సందర్భంగా రాజ శేఖర్‌ను యూనివర్సిటీ శాస్త్రవేత్తలు, అధి కారులు సన్మానించారు. కార్యక్రమంలో పరిశోధన సంచాలకులు డాక్టర్ పీవీ సత్యనారాయణ,డీన్ ఆఫ్ అగ్రికల్చర్ ఆక్టర్ సీహెచ్ శ్రీనివాస్‌రావు, డీన్ పీజీ స్టడీస్ డాక్టర్ ఏవీ రమణ , డీన్ ఇంజినీరింగ్ డాక్టర్ ఏ మణి పాల్గొన్నారు.

### ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు: మంత్రి అనగాని

రేపల్లె, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ప్రజలకు రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల్లోని ప్రజలంతా నూతనసంవత్సరంలో సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. 2025లో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేస్తోందన్నారు.

### టీడీపీలో చేరికలు



భట్టిప్రోలు జడ్పీటీసీతో పాటు టీడీపీలో చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు (కొల్లూరు), డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : భట్టిప్రోలు జడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరి వైసీపీని వీడి టీడీపీలో చేరారు. సోమవారం రాత్రి గుంటూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జడ్పీటీసీతో పాటు ఆమె భర్త, ఇరవై కుటుంబాల వారికి టీడీపీ కుండవాలను కప్పిన ఎమ్మెల్యే, వారందరినీ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బట్టు మల్లికార్జునరావు, కర్ణ శ్రీనివాస రావు పాల్గొన్నారు.

### ఎస్పీ కార్యాలయం ఎదుట న్యాయవాదుల నిరసన



ఎస్పీ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : న్యాయవాది బేతాళ ప్రకాశ రావుపై దాడి చేసిన పొన్నూరు పోలీసులపై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేస్తూ న్యాయ వాదులు ఆందోళనకు దిగారు. గుం టూరు జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఆధ్వర్యంలో మంగళ వారం పలువురు న్యాయవాదులు గుంటూరులోని ఎస్పీ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలి పారు. పోలీసు అధికారుల సూచన మేరకు ఆందోళన విరమించి, అనంతరం ఎస్పీని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయమై డీఎస్పీ చర్చించి నాలుగు రోజులు గడువిస్తే కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఉపయోగ లేదన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని, సంబంధిత పోలీసులపై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని కోరినట్లు చెప్పారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కాసు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు గౌరీ శంకర్, మాజీ అధ్యక్షుడు శాంతకుమార్, బార్ కౌన్సిల్ సభ్యులు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, పొన్నూరు న్యాయవాదులు జీఎస్ రాయల్, జయరాజ్ తది తరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఫ్లోర్‌బాల్ ఛాంపియన్ షిప్ విజేతలుగా బీహార్, తమిళనాడు జట్లు



అండర్-17 విజేత బాలుర జట్టుకు బహుమతులు పంపిణీ చేస్తున్న స్కూల్ ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు తదితరులు

నరసరావుపేట టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : నరసరావుపేట కేరిడ్జి ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో జరుగుతున్న నేషనల్ ఫ్లోర్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు మంగవారంతో ముగిశాయి. విజేతలుగా బీహార్, తమిళ నాడు జట్లు నిలిచాయి. అండర్-17 బాలుర విభాగంలో బీహార్ మొదటి స్థానంలో, ఛత్తీస్‌గఢ్ రెండో స్థానంలో, తమిళనాడు మూడో స్థానంలో నిలిచాయి. అండర్-17 బాలిక విభాగాలలో ప్రథమ స్థానంలో తమిళనాడు, ద్వితీయ స్థానంలో కర్ణాటక, తృతీయ స్థానంలో హర్యానా జట్లు నిలిచాయి. కాగా, అండర్-12 బాలుర విభాగంలో తమిళనాడు జట్టు మొదటి, జమ్ముకాశ్మీర్ రెండవ, ఆంధ్రప్రదేశ్ మూడో స్థానం పొందాయి.

### అండర్-12 విభాగంలో ఏపీకి మొదటి స్థానం

అండర్-12 బాలికల విభాగంలో ఆంధ్రప్రదేశ్ మొదటి, కర్ణాటక రెండవ, తమిళనాడు మూడు స్థానం సాధించాయి.విజేతలకు స్కూల్ ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు,డైరెక్టర్ కోమాటినేని నాస రయ్య, ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి బహుమతులు పంపిణీ చేశారు .ఇండియన్ ఫ్లోర్‌బాల్ ఫెడరేషన్ వైస్ ఛైర్మన్ దీపేంద్ర ఆర్య, అబ్జర్వర్ పంకజ్, ఏపీ ఫ్లోర్ బాల్ సెక్రటరీ కేజె జోసెఫ్, ప్రిన్సిపాల్ బర్నబాస్ క్యాంపస్ ఇన్‌చార్జి కోట బాపూజీ, అకాడమిక్ కోఆర్డినేటర్ హేమంత్ పాల్గొన్నారు.

# మల్లిక హత్య కేసులో నిందితుల అరెస్టు

పెదకాకాని, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): నంబూరులో జరిగిన షేక్ మల్లిక(29) హత్య కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు మంగళగిరి డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం, పెదకాకాని మండలం నంబూరుకి చెందిన షేక్ మల్లికకు, అదే గ్రామానికి చెందిన షేక్ అక్బర్‌తో పదిహేనేళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ తర్వాత ఏడు సంవత్సరాలకు, భర్తను, పిల్లలను వదిలేసి నంబూరుకి చెందిన యువకుడు ప్రేమ్‌కుమార్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. ఆ తర్వాత నంబూరు నుంచి గుంటూరు లోని బాలాజీనగర్‌కు కాపురాన్ని మార్చారు. అక్కడ ఉంటుండగా ప్రత్తిపాడుకు చెందిన అబ్దుల్ రెహమాన్ అనే యువకుడితో మల్లికకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలో ఆమె కోసం రూ.15 లక్షల వరకు రెహమాన్ ఖర్చు చేశాడు. తొమ్మిది నెలల క్రితం గుంటూరు నుంచి నంబూరుకు కాపురం మార్చారు. ఇక్కడి విజయ భాస్కర్‌నగర్‌లో ఉంటూ స్థానికంగా నివసించే యువకుడు నాగబాబుతో మల్లిక వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయాన్ని రెహమాన్‌కు మల్లిక చెప్పింది. నాగబాబుతో సహజీవనం చేస్తున్నాను అని, రెహమాన్ ఇంటికి రావద్దని చెప్పింది. నాగబాబుతో కలిసి ఉన్న వీడియోలను రెహమాన్‌కు షేర్ చేసింది. మల్లికను తానే దక్కించుకోవాలని భావించిన రెహమాన్, ఆమెను వశీకరణ చేసుకోవాలని అనుకున్నాడు. అందుకోసం అగతవరపాడు సమీపంలోని ఒక అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్న ఢిల్లీకి చెందిన షేక్ జానబ్ మహమ్మద్‌ని కలిశాడు. వశీకరణ చేయాలంటే రూ.3 లక్షలు ఖర్చవుతుందని, మల్లికకు సంబంధించిన దుస్తులు, జుట్టు, ఇతర వస్తువులు తీసుకురావాలని చెప్పాడు. ఇందుకు అంగీకరించిన రెహమాన్ అవన్నీ తీసుకొచ్చి ఇచ్చాడు. వశీకరణ చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. దీంతో, మలికను హత మార్చాలని రెహమాన్ నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం రూ.3 లక్షల సుపారిని ప్రకాశం జిల్లా పామురు మండలం పడమట కట్ట కిందపల్లికి చెందిన ఎర్రబల్లి కాజా రసూల్, గుంటూరు శుద్ధపల్లి డొంక ప్రాంతానికి చెందిన మానిపాటి స్వప్నలతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. గత ఏడాది డిసెంబరు 29న మహమ్మద్, కాజా రసూల్, స్వప్నలు ముగ్గురు ద్విచక్రవాహనంపై వచ్చి, ఆమె గొంతును పట్టుకొని ఒకరు పిసికారు, మరొకరు ఆమె చున్నీతో మెడకు చుట్టి గట్టిగ లాగారు. బయట నుంచి ఎవరు రాకుండా స్వప్న కాపలా ఉంది. మల్లిక మృతి చెందిన తర్వాత అక్కడి నుంచి ముగ్గురు పారిపోయారు. నలుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో పెదకాకాని నారాయణస్వామి, ఎస్సై మీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చండీగఢ్-గుంటూరుకు ఎన్‌డీపీ మద్యం అక్రమ రవాణా

- 'పుష్ప' సినిమా తరహాలో అక్రమ రవాణా వాహనం
- అదుపులో నిందితులు
- ఎక్సైజ్ శాఖ డీసీ డాక్టర్ కే శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఎవరికి అనుమానం రాకుండా నాన్ డ్యూటీ పెయిడ్ (ఎన్‌డీపీ) మద్యం అక్రమ రవాణాకు పండ్లు విక్రయించే వాహనం తరహాలో ఓ ప్రత్యేక వాహనాన్ని తయారు చేయించిన ఘనుడి బండారం బయటపడింది. గుంటూరు, నరసరావుపేట పరిసర ప్రాంతాల్లో ఈ మద్యం విక్రయిస్తున్నాడు. పక్క సమాచారంతో నిందితులను గుంటూరు వన్ టౌన్ ఎక్సైజ్ శాఖాధికారులు పట్టుకుని, వారి నుంచి 120 మద్యం ఫుల్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను గుంటూరు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే శ్రీనివాసరావు వెల్లడించారు. గుంటూరు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నరసరావుపేట జిల్లా రొంపిచర్ల మండలం తుంగపాడుకి చెందిన వ్యక్తులు బోటపాటి బాలకృష్ణ, ముద్ర మస్తాన్‌రావు, అనపర్తి యాకోబు. వీరిలో ప్రధాన నిందితడు బాలకృష్ణ. గతంలో రెండు పర్యాయాలు ఇదేవిధంగా ఎన్‌డీపీ మద్యం తీసుకొచ్చి అరెస్టు అయ్యాడు. ఇప్పుడు మూడో కేసు కూడా అతనిపై నమోదైంది. టాటా ఇన్ ప్రా మినీ ట్రక్కును ఎన్‌డీపీ మద్యం అక్రమ రవాణా కోసం 'పుష్ప' సినిమా తరహాలో తయారు చేయించారు. మూడు నెలల క్రితం చండీగఢ్ ఎన్‌డీపీ మద్యం 20 కేసులు కొనుగోలు చేసి తుంగపాడులో దాచి పెట్టారు. 10 కేసులు విక్రయించగా, ఇంకా 10 కేసుల మద్యం మిగిలి ఉంది. బాలకృష్ణ వద్ద ఈ మద్యం ఉన్నట్లు గుంటూరు వన్ టౌన్ ఎక్సైజ్ సిబ్బందికి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో బాలకృష్ణకు పట్టుకునేందుకు ఒక పథకం ప్రకారం ఎక్సైజ్ సిబ్బంది ముందుకువెళ్లారు. తమకు మద్యం కావాలనే విషయాన్ని ఓ మధ్యవర్తి ద్వారా బాలకృష్ణకు కబురు పంపించారు. దీంతో, ఐదు మద్యం సీసాలను తీసుకుని ఎన్టీఆర్ మానస సరోవరం వద్దకు బాలకృష్ణ వచ్చాడు. అక్కడ కాపుగాచి ఉన్న వన్ టౌన్ ఎక్సైజ్ సిబ్బంది అతన్ని అదుపులో తీసుకున్నారు. బాలకృష్ణ విచారణ చేయగా అసలు విషయం బయటపడింది. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి 120 మద్యం సీసాలను, ఓ వాహనాన్ని సీజ్ చేసినట్లు డీసీ పేర్కొన్నారు. సమా వేశంలో గుంటూరు ఈఎస్ అరుణ కుమారి, ఏఈఎస్ ఈడే మారయ్య బాబు, వన్ టౌన్ సీఐ లత, సిబ్బంది పాల్గొన్నారు.



నిందితులను అరెస్ట్ చేసిన ఎక్సైజ్ శాఖ డీసీ శ్రీనివాసులు, ఈఎస్ అరుణ కుమారి, ఏఈఎస్ మారయ్య బాబు, సీఐ లతా తదితరులు. స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు, వాహనం

### డిఫెన్స్ మద్యం విక్రయిస్తుండగా అరెస్టు

డిఫెన్స్ మద్యం విక్రయిస్తుండగా ఒకరిని అరెస్టు చేసి, 35 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే శ్రీనివాసరావు తెలిపారు. గుంటూరులోని బృందావన్ గార్డెన్స్‌కి చెందిన దుంప దశరథ రామిరెడ్డి గతంలో ఇండియన్ ఆర్మీలో పని చేశాడు. ప్రస్తుతం గుంటూరు ఆర్మీ క్యాంటీన్ వద్ద మద్యం కొనుగోలు చేసి తాను నివాసం ఉండే ప్రాంతంలో అధిక ధరలకు అమ్ముకుంటున్నాడు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖాధికారులకు అందిన సమాచారంతో నిందితుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి 35 ఫుల్ బాటిళ్ల డిఫెన్స్ మద్యం, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

### నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.45
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

### బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 107.115.126 |
| చికెన్ విత్ స్కిన్ | 204.00 |
| చికెన్ స్కిన్ లెస్ | 214.00 |

### 53,319 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 58,387 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 53,319 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వినుకొండ ఆంజనేయులు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 51,513 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

| వెరైటీ | కనిష్ఠధర | గరిష్ఠధర | వెరైటీ | కనిష్ఠధర | గరిష్ఠధర |
|---|---|---|---|---|---|
| నాన్ ఏసీ కామన్ వెరైటీ | | | ఏసీ కామన్ వెరైటీ | | |
| 334 | 7500 | 14000 | 334 | 7500 | 14000 |
| నెంబరు. 5 | 8000 | 13000 | నెంబరు.5 | 8000 | 12500 |
| 273 | 8000 | 10700 | 273 | 9000 | 11500 |
| 341 | 8000 | 14000 | 341 | 8000 | 14000 |
| 4884 | - | - | 4884 | 10500 | 12000 |
| సూపర్ 10 | 10500 | 13000 | సూపర్ 10 | -- | -- |
| నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ | | | ఏసీ స్పెషల్ వెరైటీ | | |
| తేజ | 7500 | 16500 | తేజ | 8000 | 16300 |
| బ్యాడిగి | 7500 | 13000 | బ్యాడిగి | 9000 | 14000 |
| దేవనూరు డీలక్స్ | 8500 | 15000 | దేవనూరు డీలక్స్ | 9000 | 13000 |
| తెల్లకాయలు | 4000 | 11500 | తెల్లకాయలు | 4000 | 10000 |

# బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె



## నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు : ఎస్పీ



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ తుషార్ డూడి

బాపట్ల, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం వార్షిక నేరాలు గురించి ఎస్పీ వివరించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. గత ఏడాది 5,361 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 3,637కు తగ్గించామన్నారు. అదేవిధంగా దొంగతనాల కేసులు గత ఏడాది 478 జరగగా ఈఏడాది 413కు తగ్గించామన్నారు. 57 శాతం రికవరీ చేయగలిగామని చెప్పారు. మహిళలకు సంబంధించిన కేసులు గత ఏడాది 659 నమోదు కాగా 531కి తగ్గించామన్నారు. అత్యాచారం కేసులు గత ఏడాది 17 జరగగా ఈ ఏడాది 11కు తగ్గినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల విషయంలో కూడా గత ఏడాది కంటే ఈ ఏడాది తగ్గించ కలిగినట్లు తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. లోక్‌అదాలత్ ద్వారా 2,421 కేసులు పరిష్కరించినట్లు వివరించారు. ఎన్‌డిపిఎస్ కేసులు గత ఏడాది 43 జరగగా ఈ ఏడాది 15కు తగ్గించామన్నారు. గంజాయి కేసులు పూర్తి స్థాయిలో అరికట్టగలిగామన్నారు. పీడీ యాక్టు కింద 21 మందిపై చర్యలు తీసుకున్నామన్నారు. ఈ విధంగా నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టటమే కాకుండా సంచలనమైన కేసులను కూడా చేధిస్తున్నట్లు ఎస్పీ వివరించారు.

## విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

● కలెక్టర్ వెంకటమురళి



నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల రూరల్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి అన్నారు. స్థానిక బాపట్ల అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో నూతన సంవత్సర సందర్భంగా మంగళవారం రాత్రి కలెక్టర్ కేక్ కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు విద్యార్థులతో కలసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, మనసుకు అహ్లాదకరంగా ఉందన్నారు. విద్య అనేది మనసులో, సమాజంలో చీకటిని ప్రారదోలి కుటుంబాలను అభివృద్ధి వైపు నడిపిస్తుందన్నారు. కుటుంబాలను ఉన్నత స్థానంలో నిలబెట్టుకోవడానికి విద్య ఎంతగానే ఉపయోగపడుతుందన్నారు. తాను ఒక వంద కుటుంబాలు ఉన్న చిన్న గ్రామంలో పెరిగానని, 8వ తరగతి నుంచి ఫస్ట్ ర్యాంకు సాధించడం తనకు అరుదైన గౌరవం ఇచ్చిందని విద్యార్థులకు తెలిపారు. తాను చిన్నతనం నుంచి ప్రభుత్వ పాఠశాల, కాలేజీలో చదువుకున్నానని, తన మొదటి ఉద్యోగం సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ప్రారంభించానని తెలిపారు. వసతి గృహాల్లో ఆకతాయిలు రాకుండా ఆడపిల్లలకు రక్షణ కల్పించడానికి 88 సంక్షేమ హాస్టల్స్‌లో 565 నిఘా కెమెరాలను జిల్లా నిధులతో ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలియజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్, ఆయన సతీమణి నాగలక్ష్మిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులతో కలసి కలెక్టర్ దంపతులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి రాజ్‌దిబోరా, జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారి ఉమ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారి కె.సుబాషిణి, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.



మండల విద్యాశాఖాధికారి ఉయ్యూరి వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తదితరులు

## ఉయ్యూరి వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయం

● బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

పిట్టలవానిపాలెం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : మండల విద్యాశాఖాధికారిగా ఉద్యోగ రీత్యా ఉయ్యూరి వెంకటేశ్వరరావు ఎనలేని సేవలందించారని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పిట్టలవానిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని సమావేశపు హాలులో మంగళవారం మండల విద్యాశాఖాధికారి-1 కె.రాజారత్నం అధ్యక్షతన ఉద్యోగ విరమణ చేసిన విద్యాశాఖాధికారి ఉయ్యూరి వెంకటేశ్వరరావు, కృష్ణకుమారి దంపతులను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. విద్యాశాఖాధికారిగా పిట్టలవానిపాలెం మండల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, కోడూరు సంగుపాలెం గ్రామప్రజలు తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మండల విద్యాశాఖాధికారి ఎస్.నిరంజన్, వివిధ మండలాలకు చెందిన విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు వేముల భూపతిరావు, కెనడి, పి.పద్మారావు, షేక్ మహబూబ్‌బాషా, కోడూరు గ్రామసర్పంచ్ ఐనంపూడి శ్రీనివాసరావు, కోమలి సొసైటీ మాజీ అధ్యక్షుడు ఉయ్యూరి వెంకటేశ్వరరావు, జాలాది లోకరాజ్యుడు, ఎ.మహేష్ విజయభాస్కర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

● ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి జి.దేవదత్తు



ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి జి.దేవదత్తు

బాపట్ల, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి జి.దేవదత్తు అన్నారు. ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలోని బాపట్ల, రేపల్లె, వేమూరు, నగరం, చీరాల, పర్చూరు, అద్దంకి ఎక్సైజ్‌స్టేషన్‌ల పరిధిలో బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. బెల్ట్‌షాపులు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ప్రజలు కూడా తమకు ఎటువంటి సమాచారం ఉన్నా తెలియజేయాలని కోరారు. జిల్లాలో ఎక్సైజ్ సిబ్బంది ప్రతిరోజు స్టేషన్ పరిధిలో ఇంటలిజెన్స్ సేకరించి అనుమానిత ప్రదేశాలలో ప్రతిరోజు దాడులు నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో డిసెంబరు నెలలో 52 కేసులు నమోదు చేసి 52 మందిని అరెస్ట్ చేసి 113.76 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవటం జరిగిందన్నారు. నిరంతర నిఘాతో దాడులు చేస్తున్నామన్నారు.

## పౌష్టికాహారంతో కిశోరి బాలికలకు ఆరోగ్యం : కమిషనర్

బాపట్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : పౌష్టికాహారం తీసుకోవటం ద్వారా కిశోరి బాలికలు ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ జి.రఘునాధరెడ్డి తెలిపారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిశోరివికాసం కార్యక్రమాన్ని బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించారు. పీవోటీలకు శిక్షణ నిచ్చారు. కమిషనర్ ముఖ్యఅతిథిగా పాల్గొని కిశోరబాలికల ఆరోగ్యం, విద్య, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సాధికారిత, బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను టీవోటీలు మున్సిపాలిటీలోని అన్ని వార్డులో తెలియజేయాలని చెప్పారు. ముఖ్యంగా చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో లక్ష్మీపార్వతి, చైల్డ్‌ప్రొటెక్షన్ ఆఫీసర్ కృష్ణ, మైండ్‌మిషన్ గోపాలరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు కుమారి, పద్మావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.



యలమందల గ్రామంలోని రామాలయంలో సీఎం చంద్రబాబుకు ఆశీర్వచనాలు అందజేస్తున్న అర్చకులు





కోటప్పకొండలో చంద్రబాబుకు జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు

# పాలనను.. పట్టాలెక్కిస్తున్నాం

(7వ పేజీ తరువాయి)

కష్టాల రాకుండా చూసుకుంటామని తెలిపారు.

### గోదావరితో తెలుగుతల్లికి జలహారతి

కూటమి ప్రభుత్వం నీటి భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు చెప్పారు. గోదావరి జలాలతో తెలుగుతల్లికి జలహారతి పడతామన్నారు. నదుల అనుసందానంతో నీటి కొరత తీర్చి, కరువు లేకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వరదలతో గోదావరి నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోందని, 300 టీఎంసీలని ఒడిసిపట్టి పల్నాడు జిల్లా మీదగా బనకచర్లకు తరలిస్తే రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుందన్నారు. ఈ దిశగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.

### త్రికోటేశ్వరస్వామికి పూజలు

యలమందల గ్రామంలో పర్యటన అనంతరం చంద్రబాబు రోడ్డుమార్గంలో కోటప్పకొండకు వెళ్లారు. కొండపై శ్రీత్రికోటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి ప్రసాదం, వస్త్రాన్ని అర్చకులు చంద్రబాబుకు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. కోటప్పకొండలో అభివృద్ధిపై అధికారులు, దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అరవిందబాబుతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చర్చించారు. నిలిచిపోయిన రోప్ నిర్మాణాన్ని గుర్తు చేసి, పాతకోటేశ్వరస్వామి దేవాలయానికి సోపాన మార్గం నిర్మించాలని కోరారు. కోటయ్య తిరునాళ్లకు నిధులు కేటాయించాలని కోరగా చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. అంతకముందు అర్చకులు, ఈవో చంద్రశేఖరరావు ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఆలయ ట్రస్టీ రామకృష్ణ కొండలరావుతో పాటు డాక్టర్ కోడెల శివరాం తదితరులు పాల్గొన్నారు.

### యలమందల బాధ్యత నాదే...

యలమందల గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చంద్రబాబు తెలిపారు. ఆ బాధ్యత తాను తీసుకుంటానని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. గ్రామంలోని పట్టాల కుటీర పరిశ్రమ ఎందరికో ఉపాధి ఇస్తున్నదన్నారు. గ్రామంలో చదువుకున్న వారు ఎక్కువగానే ఉన్నారన్నారు. వాణిజ్య పంటలు సాగు చేస్తున్న రైతులు హుషారుగా ఉన్నారని తెలిపారు. బుడిగజంగాల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. గ్రామంలోని అందరూ ఇళ్లకు సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

### ముఖ్యమంత్రి వరాలు..

- పిడుగురాళ్ల వైద్య కళాశాలను ఈ ఏడాదే ప్రారంభించాల్సింది. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన కళాశాలలోని పనులను ఏడాదిలోపు పూర్తి చేస్తాం. వచ్చే ఏడాది తరగతులను ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాను.
- లెదర్ పార్కుపై ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రణాళికను రూపొందిస్తే పల్నాడు జిల్లాలో ఏర్పాటు చేస్తాం.
- యలమందల గ్రామంలో కల్యాణ మండపం నిర్మాణానికి డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు కోరిన విధంగా నిధులు మంజూరు చేస్తాం. అధికారులు అంచనాలు తయారు చేస్తే త్వరలోనే మండపాన్ని పూర్తి చేస్తాం.
- గ్రామంలో గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు రూ.24 లక్షల బకాయిలు ఉన్నాయి. వాటిని వెంటనే చెల్లించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.
- వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేస్తాం.



చంద్రబాబుతో యువత సెల్ఫీ..





చంద్రబాబుకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యేలు యరపతినేని, కన్నా, బ్రహ్మారెడ్డి



కోటప్పకొండను పరిశీలిస్తున్న బాబు



ఎన్టీఆర్ విగ్రహం వద్ద చంద్రబాబుతో నేతలు



పేదల సేవ సభకు హాజరైన మహిళలు






మాట్లాడుతున్న డాక్టర్స్ సెల్ రాష్ట్ర నేత కడియాల వెంకటేశ్వరరావు





# సరికొత్త.. కాంతులు

### అంతటా నూతన సందడి
### 2024కు వీడ్కోలు.. 2025కు స్వాగతం
### పోలీసుల తనిఖీలు.. ఎక్కడికక్కడ డ్రంకెన్‌డ్రైవ్
### అర్ధరాత్రి చర్చలు, ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు

గుంటూరు, బాపట్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పల్లె.. పట్టణం అన్న తేడా లేకుండా అంతటా నూతన సంవత్సర సందడి నెలకుంది. మంగళవారం అర్ధరాత్రి 2024 సంవత్సరానికి వీడ్కోలు చెప్తూ.. 2025 సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. యువకులు నయా జోష్‌తో సందడి చేశారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి బాణసంచా కాల్చారు. యువకులు ద్విచక్ర వాహనాలపై సంచరిస్తూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ కేరింతలు కొట్టారు. విద్యా సంస్థల్లో నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ముఖ్య ఆలయాలు, చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయాలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా ప్రార్థనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. చర్చిల్లో క్యాండిల్స్ వెలిగించి భక్తిశ్రద్ధలతో ఏసును కీర్తించారు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. వ్యాపార, విద్యా సంస్థలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. కొనుగోలుదారులతో స్వీట్స్ దుకాణాలు, బేకరీలు కిటకిటలాడాయి.

### కడగండ్లు దాటుకుని..

ఊహించని ఉపద్రవాలు వాటి తాలూకూ నష్టాలు, కడగండ్లను అధిగమించి నేడు కాంతులీనే కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టిందేకు ప్రజలు సిద్ధమయ్యారు. చేదు జ్ఞాపకాలను వదిలించుకుని, తీపి గుర్తులతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్నారు. గడిచిన ఐదేళ్లలో పాలకుల నిర్లక్ష్యంతో ఎక్కడ చూసినా గుంతల మయంగా మారిన రోడ్లు.. ప్రమాదాలు ప్రజలు వేధించాయి. కూటమి ప్రభుత్వం రాకతో రహదారుల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఇసుక దోపిడీతో నిర్మాణ కార్మికుల ఉపాధి కోల్పోగా, కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక పాలసీతో వారికి చేతి నిండా పని దొరికింది. రాజధాని అమరావతిని పాడుబెట్టిన గత ప్రభుత్వం అక్కడ లక్షలాది మంది ఉపాధిని దెబ్బతీయగా, కూటమి ప్రభుత్వం రాకతో రాజధాని ప్రాణం పోసుకుంది. తిరిగి అక్కడ లక్షల మందికి ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయి. వంట గ్యాను భారం మోయలేని జనసామాన్యంపై ఉచిత గ్యాస్ సిలిండర్ ఊరట నిచ్చింది. వచ్చే ఏడాది మరో రెండు సిలిండర్లు రానుండడంతో వారు ఆనందంగా ఉన్నారు. పించన్లను ఒక్కసారిగా భారీ మొత్తంలో పెంచడమే కాకుండా, టంఛనుగా ఇస్తుండడంతో పింఛనుదారుల ఆనందానికి అవధులు లేవు. సమాజంలో అన్ని వర్గాలు గతం తాలూకా ఇబ్బందులు, కష్టాల నుంచి బయట పడి సంతోషంగా ఉన్నారు. దీంతో చిన్నా పెద్ద అన్న తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారు.





గుంటూరు బ్రాడీపేట సాయిబాబా గుడిలో భక్తులు



గుంటూరు : పునీత ఆగ్నేసమ్మ దేవాలయంలో క్యాండిల్స్ వెగిలిస్తున్న భక్తులు



గుంటూరు : డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీసులు

### భారీగా మోహరించిన పోలీసులు

నూతన సంవత్సరం సందర్భంగా ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ఎక్కడికక్కడ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల ఎస్పీలు సతీష్‌కుమార్, శ్రీనివాసరావు, తుషార్‌డూడీల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నుంచే పోలీసులు భారీగా ఎక్కడికక్కడ మోహరించారు. గుంటూరు, బాటప్ల, నరసరావుపేటతో పాటు ప్రధాన పట్టణాలు, మండల కేంద్రాల్లోని ప్రధాన కూడళ్లలో పికెట్లు ఏర్పాటు చేశారు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ కేరింతలతో ద్విచక్ర వాహనాలపై యువత చేస్తున్న విన్యాసాలకు చెక్ పెట్టారు. మందుబాబులు వాహనాలపై రెచ్చిపోకుండా ఎక్కడికక్కడ డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించి కట్టడి చేశారు. పెద్ద సంఖ్యలో పోలీసులు రోడ్లపై మోహరించడంతో యువకుల అతివేగానికి బ్రేక్ పడింది. మరోవైపు లాడ్జీలు, హోటల్స్, అతిథి గృహాలపై కూడా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.

### చీర్స్‌తో వేడుకలు

గుంటూరు(కార్పొరేషన్): నూతన సంవత్సరానికి చీర్స్‌తో స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం నుంచి పెద్దఎత్తున మద్యం అమ్మకాలు జరిగాయి. మందు పార్టీలతో న్యూ ఇయర్ వేడుకలను యువత పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. గత ఏడాది ఉమ్మడి గుంటూరు జిల్లాలో రూ.249.69 కోట్ల మద్యం అమ్మకాలు జరగ్గా ఈ ఏడాది అంతకంటే ఎక్కువగానే జరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గుంటూరు శ్రీ కన్వెన్షన్, కేసర్ కంటిన్యూ, మెజెస్ డ్రైవ్ పోలీస్ రెస్టారెంట్, మంగళగిరి పరిధిలోని వాల్యూ సిటీ క్లబ్ హౌస్, విజయవాడ క్లబ్‌లలో నైట్ మందు పార్టీ, న్యూ ఇయర్ వేడుకలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. దీంతో అక్కడ మందుబాబులు ఖుషీఖుషీగా సంబరాలు చేసుకున్నారు. జనవరి ఒకటిన అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాల కోసం బార్లు, వైన్స్‌లకు అనుమతిచ్చారు.







## సీఐలకు తీపి కబురు

### పలువురికి డీఎస్పీలుగా ఉద్యోగోన్నతి
### జాబితా సిద్ధం చేసిన డీజీపీ కార్యాలయం

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కొత్త సంవత్సరంలో రేంజి పరిధిలోని గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని సీఐలకు తీపికబురు అందనున్నది. ఎంతోకాలంగా ఉద్యోగోన్నతి కోసం ఎదురుచూస్తున్న సీఐలు దీనిని నూతన సంవత్సర కానుకగా భావిస్తున్నారు. 1995, 1996, 1999, 2003 బ్యాచ్ ఎస్ఐలకు త్వరలో డీఎస్పీలుగా ఉద్యోగోన్నతి లభించబోతోంది. ఈ మేరకు ఇప్పటికే డీజీపీ కార్యాలయం రాష్ట్ర వ్యాప్తంగా సీనియారిటీ ప్రకారం 155 మంది సీఐల జాబితాను ఉద్యోగోన్నతి కోసం సిద్ధం చేసింది. రేంజ్‌కి సంబంధించి ఆ జాబితాలో ఉన్న సీఐల వివరాలు ఇలా ఉన్నాయి..

**1995 బ్యాచ్:** కే వెంకటేశ్వర్లు, బెల్లం శ్రీనివాసరావు, సీహెచ్ చంద్రమౌళి, యూ సత్యనారాయణ, జీ పూర్ణచంద్రరావు, ఎం వెంకట సుబ్బారావు, అళహరి శ్రీనివాస్, కే వేమారెడ్డి, ఎస్ సత్యనారాయణ, టీఎక్స్ అజయ్‌కుమార్, సీ మాణిక్యరావు, సీహెచ్‌వీ శేషయ్య, కేవీ రాఘవేంద్రరావు, మద్ది శ్రీనివాసరావు, పీ కరుణాకర్‌రావు, వీ శ్రీరామ్, ఎస్‌వీ రాజశేఖర్‌రెడ్డి, జీ తిరుమలరావు, ఎస్ శ్రీనివాసులురెడ్డి

**1996 బ్యాచ్:** ఎస్ శ్రీకాంత్‌బాబు, ఐ శ్రీనివాసన్, ఎన్ రామారావు, పీ మాధవరావు, ఎం లక్ష్మణ్, ఎస్ ఆంథోనీరాజు, పీ కిశోర్‌బాబు, బత్తుల శ్రీనివాసరావు, జీ మంగారావు, బీటీ నాయక్, డీ వెంకన్నచౌదరి, జీ వెంకటేశ్వర్లు, కొంకా శ్రీనివాసరావు, బీ చిన్నమల్లయ్య

**1999 బ్యాచ్:** బీ రమేష్‌బాబు, ఆర్ ధర్మేంద్రబాబు ఏ అశోక్‌కుమార్, బీ కల్యాణరాజు, యూ సుధాకర్‌రావు, ఏవీ రమణ, ఎం హైమారావు, ఐ వెంకటేశ్వర్లురెడ్డి, షేక్ కరిముల్లాషావలి, ఆర్‌ఎస్ కిశోర్‌కుమార్, వీ భూషణం, డీ మల్లికార్జునరావు, యూవీ శోభన్‌బాబు

**2003 బ్యాచ్:** బీ నాగరాజు(2008), షేక్ సుల్తాన్‌బాష(2008), మాకినేని శ్రీనివాసరావు(2008), టీ సంజీవ్‌కుమార్, బీ పాపారావు, టీ విజయకృష్ణ, కొండవీటి శ్రీనివాసరావు, ఏఎస్ రామకృష్ణారెడ్డి, జి.రామారావు, వో దుర్గాప్రసాద్, జీ రవికుమార్, వీ సుధాకర్‌రెడ్డి, బీ కోటేశ్వరరావు, జీ నారాయణ, వీవీ ఆంజనేయులు, మారీదు శ్రీనివాసరావు.


2025
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
స్వర్గీయ గొట్టిపాటి
హనుమంతరావు గారు
మాజీ మంత్రివర్యులు
ప్రపంచం మెచ్చిన పరిపాలనాదక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి,
మానవతావాది, జనసేనాని, డిప్యూటి సియం
శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గారికి,
ఆపదలో ఉన్న కార్యకర్తలకు ఆపద్బాంవుడు, భవిష్యత్ ముఖ్యమంత్రి
శ్రీ నారా లోకేష్ బాబు గారికి,
అన్న NTR గారాల పట్టి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు
శ్రీమతి పురంధరేశ్వరి గారికి...
ఆరంభంలో మార్టూరు... ఆపై అద్దంకి నియోజకవర్గ ప్రజల జేజేలతో
ఓటమి ఎరుగని నేతగా ముందుకు సాగుతూ, నేడు మంత్రిగా
రాష్ట్ర ప్రజల మద్దతుతో పాటు గౌ॥ శ్రీ చంద్రబాబునాయుడు గారి
ప్రత్యేక మన్ననలు పొందిన రాజనీతిజ్ఞుడు, రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
మీ...
కామేపల్లి లక్ష్మీప్రసాద్
కామేపల్లి గ్రానైట్స్ అండ్ ఎక్స్‌ఫోర్ట్సు
జొన్నతాళి, మార్టూరు మండలం

## ఎమ్మెల్యే ఆనందబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు

వేమూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : వేమూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు 2025 నూతన ఆంగ్ల నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షను వెలిబుచ్చారు.

































పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు తదితరులు


లబ్ధిదారులకు పెన్షన్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

# చంద్రన్న ధ్యాస, శ్వాస రాష్ట్ర దినదినాభివృద్ధిపైనే

● **ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు**

చుండూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : అంతా నా ఇష్టం అంటూ జగన్ ఐదేళ్ల పాలన అరాచకాలతో, అక్రమాలతో వ్యవస్థలను నిర్వీర్యం చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. మండూరులో మంగళవారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్లి వృద్ధులకు, దివ్యాంగులకు పెన్షన్ అందించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ, దేశంలో విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు ఆనాడు సాంకేతిక విద్యను రాష్ట్రానికి త్వరితగతిన అందించడం వలనే ఈ రోజు ప్రతి గ్రామం నుంచి పదుల సంఖ్యలో విదేశాల్లో ఉపాధి అవకాశాలు పొందారు. రాష్ట్రంలో జగన్ పార్టీ 11 సీట్లకు పరిమితమైనా ప్రజలు ఛీదరించినా సిగ్గు లేకుండా విద్యుత్ చార్జీలపై వితండ వాదంతో రోడ్డెక్కుతున్నారని అన్నారు. రోడ్లు ధ్వంసమై నడవటానికి కూడ ఇబ్బందులు పడినా జగన్ పట్టించుకోలేదని, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ రహదారులను తీర్చిదిద్దడానికి కంకణబద్దులయ్యారన్నారు. రూ.4500 కోట్లతో రోడ్లు, ఇతర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయిస్తున్నారని, రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు పరుస్తుందని ఎమ్మెల్యే ఆనందబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బాపట్ల పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడు తమ్మా శివారెడ్డి, కుర్రి వెంకటరెడ్డి, గుదేటి బాలకోటిరెడ్డి, విఎస్‌కె ప్రసాద్, కేశం శ్రీనివాసరావు, తమ్మా మోహన్‌రెడ్డి, జొన్నకూటి సాంబశివరావు, దేవిరెడ్డి నాగేశ్వరరావు, శ్రీమాన్, చెక్కా బుచ్చయ్య, మన్నవ రాజశేఖర్, సర్పంచ్ జొన్నకూటి ఉమాదేవి పాల్గొన్నారు.

### కప్పలవారిపాలెం, ఖాజీపాలెంలో...

పిట్టలవానిపాలెం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఖాజీపాలెం గ్రామపంచాయతీలోని కప్పలవారిపాలెం, ఖాజీపాలెం గ్రామాలలోని పెన్షన్ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్‌లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వేగేశన మాట్లాడుతూ నూతన సంవత్సరం కావటంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బాపట్లనియోజకవర్గ స్థాయిలోని అన్ని మండలాలలో ఒక రోజు ముందుగా పెన్షన్ పంపిణి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు సాంబిరెడ్డి, బాపట్ల నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, పిట్టలవానిపాలెం మండల టీడీపీ అధ్యక్షుడు ఎండీ అఫ్జల్, ఇన్‌చార్జి ఎంపీడీవో ఎ.ఏలీషాబాబు, తహసీల్దార్ పి.మెహర్‌కుమార్ వివిధశాఖల అధికారులు, ఖాజీపాలెంగ్రామ టీడీపీ అధ్యక్షులు దండు శ్రీనివాసరాజు, ఖాజీపాలెం మాజీ సర్పంచ్ మంతెన శ్రీదేవి కృష్ణమూర్తిరాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి దాసరి వెంకటశివకుమార్, బీజేపీ మండల మాజీ అధ్యక్షులు పరిమి రామకృష్ణసాయిబాబు, తోటకూర శ్రీనివాసరాజు, పలువురు గ్రామపెద్దలు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### పట్టణంలో పెన్షన్లు పంపిణీ చేసిన కమిషనర్


పెన్షన్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి

బాపట్ల, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి ప్రారంభించారు. తెల్లవారుజామున 5 గంటలు నుంచే సిబ్బందితో కలిసి వార్డులలో తిరిగి లబ్ధిదారులకు పెన్షన్ అందించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పెన్షన్లు పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఇమామ్, శానిటరి ఇన్‌స్పెక్టర్ కరుణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కర్లపాలెం మండలంలో...

కర్లపాలెం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : కర్లపాలెంలో 7,871 పెన్షన్లు ఉన్నాయని వీటి తాలూకా 3 కోట్ల 32 లక్షల 81వేల500 రూపాయలు పెన్షన్‌దారులకు ప్రతినెల పంపిణీ చేస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి కేఎల్ ప్రభాకరరావు తెలిపారు. కర్లపాలెంలో మంగళవారం పెన్షన్‌దారులకు పంచాయతీ కార్యదర్శి సునీత, టీడీపీ నాయకుడు బాజీతో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు. మండలంలో 90 శాతం పెన్షన్లు పంపిణీ చేశామని ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీలలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, పలుశాఖల అధికారులు పెన్షన్‌లను పంపిణీ చేశారు.

### వేమూరు మండలంలో...


జంపనిలో పెన్షన్లు పంపిణీలో పాల్గొన్న లేబర్ అసిస్టెంట్ కమిషనర్ శివప్రసాద్

వేమూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని 17 గ్రామాల్లో మంగళవారం పెన్షన్ల పంపిణీ నూరుశాతం పూర్తయినట్లు మండల అధికారులు తెలిపారు. ఎంపీడీవో శివన్నారాయణ, తహసీల్దార్ సుశీల పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమాన్ని లేబర్ అసిస్టెంట్ కమిషనర్, పెన్షన్ల పంపిణీ ప్రత్యేక అధికారి డివి శివప్రసాద్ పరిశీలించారు. కొన్ని గ్రామాలను తిరిగి స్వయంగా ఆయన చేతుల మీదుగా కొందరికి పెన్షన్లు పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది, ఇతర శాఖల ఉద్యోగులు గ్రామాల స్థాయి అధికారులకు ఎంపీడీవో అభినందనలు తెలిపారు.

### కొల్లూరు మండలంలో...

కొల్లూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు 96.07 శాతం పూర్తయినట్లు ఎంపీడీవో కె.నరసింహారావు మంగళవారం సాయంత్రం తెలిపారు. మండలంలోని 24 గ్రామాల్లో 9034 మంది పింఛన్‌దారులు ఉండగా 8679 మందికి పింఛన్ సొమ్ము అందించినట్లు చెప్పారు. మిగిలిన లబ్ధిదారులకు రెండో రోజున పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.

### గూడవల్లిలో...

చెరుకుపల్లి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : మండలంలోని గూడవల్లికి చెందిన సుంకర శివరామ్‌ప్రసాద్ ఈనెల మొదటివారంలో అనారోగ్యంతో చనిపోయారు. ఆయన చనిపోవడంతో మంగళవారం ఆ పెన్షన్‌ను ఆయన భార్య సుంకర అరుణకుమారికి అందజేశారు. ఈసందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హామీ మేరకు ఈనెల నుంచి స్పౌజ్ పెన్షన్లు అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, సురేష్‌బాబు, ఆలపాటి నరేంద్ర, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### రేపల్లెలో...

రేపల్లె, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. పాతపట్నంలోని 2, 3వ వార్డుల్లో మంగళవారం పింఛన్ల పంపిణీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరానికి ఒక్కరోజు ముందే పెన్షన్లు అందివ్వటం కూటమి ప్రభుత్వానికి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటి చైర్మన్ పంతాని మురళీధరరావు, మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు, మాజీ కౌన్సిలర్ పంతాని సాయికుమార్, జనసేన నాయకులు దామెర్ల రమేష్, దేవగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.


కర్లపాలెంలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు, కార్యదర్శి సునీత


2వవార్డులో పెన్షన్లు పంపిణీచేస్తున్న మంత్రిసోదరుడు అనగాని శివప్రసాద్

## రాష్ట్ర స్థాయి కవితల పోటీల విజేతలు

బాపట్ల, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : సాహితీ భారతి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కవితల పోటీలలో విజేతల పేర్లను సాహితిభారతి అధ్యక్షులురావూరి నరసింహవర్మ, కోశాధికారి ఆదంషఫీలు మంగళవారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. కాకర్లమూడికి చెందిన బొల్లిముంత శ్రీనివాసరావు రచించిన రైతన్న మేలుకో కవితకు ప్రథమ బహుమతి, విజయవాడకు చెందిన బుచ్చి తిరుపతిరావు రచించిన ఒక్క క్షణం కవితకు ద్వితీయ బహుమతి, మల్కాజిగిరిజిల్లా మేడ్చల్‌కు చెందిన శ్రీవాణి రచించిన ఓ మానవుడా మేలుకో కవితకు తృతీయ బహుమతి లభించిందని తెలిపారు. ప్రత్యేక బహుమతులు వేటపాలెంకు చెందిన పల్లప్రోలు నాగ మనోహర్ లోహియ రచించిన మానవత్వం ఆరోగ్యం కవితకు, కొలకలూరుకు చెందిన నూతక్కి పూర్ణాచారి రచించిన పక్షి విలాపం కవితకు, బాపట్లకు చెందిన మున్నం కిరణ్ రచించిన అంతిమ యాత్ర కవితకు, కరీంనగర్‌కు చెందిన మున్నం మాలతి రాజేశ్వరరావు రచించిన కవితకు ప్రత్యేక బహుమతులు లభించిందని తెలిపారు. ఈ బహుమతులు ఈనెల 25వ తేది సాహితీ భారతి మహాసభలో విజేతలకు బహుమతులు అందజేయబడుతాయని సాహితిభారతి ఉపాధ్యక్షులు మర్రిమాల్యాద్రిరావు తెలిపారు.

## సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్‌గా నాగిరెడ్డి


కలెక్టర్‌ని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాగిరెడ్డి

బాపట్ల, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్‌గా నాగిరెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఏపీసీగా మురళిని నియమించినప్పటికి ఆయన విధులలో చేరలేదు. దీంతో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న నాగిరెడ్డిని పదోన్నతిపై ఇక్కడ నియమించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన కలెక్టర్ జె.వెంకటమురళిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

































## భూముల ఆన్‌లైన్ సమస్యపై సీపీఎం నాయకుల వినతి పత్రం


కొల్లూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : లంక గ్రామాల్లో వ్యవసాయ భూములు ఆన్‌లైన్ చేసే విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం నాయకులు ప్రత్యేక అధికారి రాంబాలాజీరెడ్డికి వినతి పత్రం అందించారు. మండల పరిధిలోని జువ్వలపాలెం, తడికలపూడి గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆయా సదస్సుల్లో ప్రత్యేక అధికారితో పాటు తహసీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. జువ్వలపాలెంలో జరిగిన సదస్సులో సీపీఎం మండల కార్యదర్శి వేములపల్లి వెంకట్రామయ్య, బొనిగల సుబ్బారావు ప్రత్యేక అధికారికి లంక గ్రామాల్లోని రైతుల సమస్యల గురించి వివరించారు. డీటీ శ్రీనివాసరావు, సర్వేయర్ హర్షవర్ధన్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.













## పాఠశాలలో వాటర్‌ప్లాంట్ ప్రారంభం


పాఠశాలలో ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ, నిర్వాహకులు

పిట్టలవానిపాలెం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఖాజీపాలెం గ్రామపంచాయతీలోని మంతెన సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పాఠశాల ఉపాధ్యాయులు, నిర్వాహకులు, కూటమినాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేముల భూపతిరావు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి కోసం విద్యా శాఖా మంత్రి నారా లోకేశ్ ప్రభుత్వ సహకారంతో మరిన్ని నిధులు వెచ్చిస్తున్నారని రాబోయే రోజుల్లో పాఠశాలలో క్రీడాప్రాంగణాలు, పాఠశాలల వసతి గదులు, విద్యార్థులకు మౌలికసదుపాయాలు కల్పించటంలో ప్రాముఖ పాత్ర వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, పాఠశాల పీఈటీ షేక్ కరీముల్లా, వాటర్ ప్లాంట్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వేమూరులో మండల స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన


వేమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న ఉపాధ్యాయ బృందం

వేమూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు మంగళవారం వేమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మజ పర్యవేక్షణలో జరిగిన ప్రదర్శనకు జంపని హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు పోతురాజు కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ప్రదర్శనను ఎంఈవో వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గాయత్రి, కళాశాల అధ్యాపకులు హైమావతి జడ్జిలుగా వ్యవహరించారు. వేమూరు, చావలి, కుచ్చెళ్లపాడు, పెరవలి, వరహాపురం ఉన్నత పాఠశాలలతో పాటు పోతుమర్రు, చదలవాడ గ్రామాలకు చెందిన యుపి పాఠశాలల విద్యార్థులు ప్రదర్శన కార్యక్రమంలో తమ ప్రతిభను కనబరుస్తూ 27 ప్రదర్శనలను నిర్వహించారు. వాటిలో వ్యక్తిగత ప్రదర్శన ద్వారా చావలి హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని వి.వల్లభాదేవిశ్రీ సామూహిక విభాగంలో పెరవలి హైస్కూల్‌కు చెందిన వి జయలక్ష్మి, జాంధవిల ప్రదర్శనను ఉపాధ్యాయ వ్యక్తిగత ప్రదర్శనలో భాగంగా చావలి హైస్కూల్‌కు చెందిన గోపాల కృష్ణారావు ప్రదర్శనను జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక చేశారు. జనవరి 3న బాపట్లలో జరగనున్న ప్రదర్శనలో మూడు విభాగాల్లో ఎంపికైన ప్రదర్శనలను తిరిగి ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు మల్లికార్జునరావు, సువర్చలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టుల నిర్మాణ పనులు ప్రారంభం


ఓల్డుటౌన్‌లో కల్వర్టు నిర్మాణపనులను పరిశీలిస్తున్న అనగానిశివప్రసాద్, ఆర్ అండ్ బీ అధికారులు

రేపల్లె, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : నిత్యం వేలాదిమంది ప్రయాణికులు, వాహనచోదకులు రాకపోకలు సాగించే రేపల్లె, గుంటూరు వెళ్ళే రహదారైన అంకమ్మచెట్టు వద్ద గత వైసీపీ ప్రభుత్వ హాయాంలో ఐదేళ్ళు పట్టించుకోకపోవటంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురై పదుల సంఖ్యల్లో తీవ్రగాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. ఎన్నిసార్లు ప్రయాణికులు విన్నవించుకున్నా వైసీపీ ప్రభుత్వంలో పట్టించుకున్న దాఖలాలు లేవు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రత్యేక దృష్టిసారించి ఆర్‌అండ్‌బీ అధికారులు జాతీయ రహదారుల అధికారులతో మాట్లాడి ప్రత్యేక గ్రాంట్‌ను తీసుకువచ్చి కల్వర్టు నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ పనులను మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ ప్రారంభించి పనులను పర్యవేక్షించారు. త్వరితగతిన కల్వర్టు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టుదారులను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డొక్కు వీరయ్య దేవగిరి రవి, గోగినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 90 శాతం సబ్సిడీపై 150 గోకులం షెడ్లు ఏర్పాటు

- రూ.3.11 కోట్లు ఉపాధి నిధులు విడుదల


వెటర్నరీ ఏడీ డాక్టర్ జనార్ధనరావు

వేమూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గోకులం పథకం ద్వారా నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో పశు పోషక రైతులు 150 మందికి షెడ్ల నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం ఆమోదం లభించిందని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జనార్ధనరావు తెలిపారు. ఆయన వేమూరులోని పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో మంగళవారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత కలిగిన పశు పోషకులను గుర్తించి గోకులం ద్వారా షెడ్ల నిర్మాణానికి ఆమోదం తెలపడం జరిగిందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన ఈ పథకం ద్వారా ఉపాధి నిధులు 90 శాతం విడుదలవుతాయని 10 శాతం మాత్రమే రైతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. నియోజకవర్గంలో 150 షెడ్ల నిర్మాణానికి రూ.3.11 కోట్లు నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. వాటిలో 90 శాతం సబ్సిడీ కింద ఉపాధి నిధులు రూ.2 కోట్ల 79 లక్షల 90 వేలు విడుదల కాగా రైతుల నుంచి 10 శాతం చెల్లింపు ద్వారా రూ.31.10 లక్షలు మాత్రమే వసూలు చేయడం జరిగిందన్నారు. వీటిలో 36 షెడ్ల నిర్మాణం పూర్తయి ప్రారంభించడం జరిగింది. 30 షెడ్ల నిర్మాణాలను ప్రారంభించాల్సి ఉంది. 84 షెడ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. నియోజకవర్గంలో జాతీయ సర్వే 66 శాతం పూర్తయిందన్నారు. గొంతువాపు జబ్బు నివారణ టీకాలను ప్రారంభించామని 22,600 పశువులకు టీకాలు వేయాల్సి ఉండగా 9760 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు.

## కులగణనపై సామాజిక తనిఖీ : కలెక్టర్

బాపట్ల, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 7వ తేది వరకు షెడ్యూల్ కులాల కులగణనపై సామాజిక తనిఖీ నిర్వహించి అభ్యంతరాలు స్వీకరిస్తామని కలెక్టర్ జె.వెంకటమురళి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ కులాల కులగణన వివరాలను గ్రామ, వార్డు సచివాలయాలలో ప్రదర్శించామని, దీనిపై వచ్చే అభ్యంతరాలను 11వ తేదీ వరకు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తామన్నారు. కులగణన తుది వివరాలను 17వ తేదీన సచివాలయాలలో ప్రదర్శిస్తామని తెలిపారు. కులగణనపై వచ్చిన అభ్యంతరాలు, గ్రీవెన్స్ మూడుదశలలో తనిఖీలు ఉంటాయన్నారు. పేరు, ఆధార్, నెంబరు, పుట్టిన తేదీ, వయస్సు, ఉపకులం, మరుగుదొడ్డి, తాగునీటి సౌకర్యాలు, విద్యార్హత, వృత్తి, వ్యవసాయం వంటి వివరాలను సచివాలయాలలో ప్రదర్శిస్తామన్నారు. పౌరుల నుంచి వచ్చిన అభ్యంతరాలను వీఆర్వో క్షేత్ర స్థాయిలో వాస్తవాలను పరిశీలించి ఆర్‌ఐకి నివేదిస్తారన్నారు. నివేదికలలోని వివరాలను పరిశీలించి తుది ఆమోదం తెలిపి వివరాలు భద్రపరుస్తామని తెలిపారు. ఈ వివరాలలో ఖచ్చితత్వాన్ని పెంపొందించేందుకు సహాయ సాంఘిక సంక్షేమాధికారులతో 50 మంది వివరాలను తనిఖీ చేస్తారని సామాజిక తనిఖీ విధానాన్ని కలెక్టర్, ఆర్డీవోలు ప్రత్యేకాధికారులు పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు.

## మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా సుబ్బారావు


మెండు వెంకటసుబ్బారావు

రేపల్లె, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా సీనియర్ న్యాయవాది మెండు వెంకటసుబ్బారావును మంగళవారం మున్సిపల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలోని న్యాయపరమైన లావాదేవీలను ఈయన పర్యవేక్షిస్తారని తెలిపారు. గత 24 సంవత్సరాలుగా రేపల్లె కోర్టులో సీనియర్ న్యాయవాదిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా మెండు వెంకటసుబ్బారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎన్నిక చేయటం మరింత బాధ్యత పెంచిందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రక్తదానంతో ప్రాణదానం

రేపల్లె, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సబ్ డిస్ట్రిక్ బ్రాంచ్ మేనేజర్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య అన్నారు. స్థానిక రెడ్‌క్రాస్ కార్యాలయంలో మంగళవారం కడప పెద్దదర్గా 10వ పీఠాధిపతి హజరత్‌కాజా సయ్యద్‌హుషా అమీన్‌నుల్లా మహ్మద్‌మహమ్మదుల్ హుస్సేన్ క్వాద్రీవారి జన్మదినాన్ని పురస్కరించుకుని వారి శిష్యబృందం రక్తదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి శిష్యబృందం పదిమందికి రక్తదానం చేయ్యటం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు అడుచుమల్లి ప్రభాకర్, సయ్యద్‌కరిముల్లా, డొక్కుబుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో 50 మంది రక్తదానం



యూనియన్ బ్యాంక్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న, మెండు మహేంద్ర భాస్కరరావు


కర్లపాలెం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : కర్లపాలెంలోని యూనియన్‌బ్యాంక్‌లో బాపట్ల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆలిండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ చైర్మన్ మెండు మహేంద్రభాస్కరరావు, బ్యాంక్ మేనేజర్ కేసాని మానసా అధ్యక్షతన ప్రారంభించారు. ఈ శిబిరంలో 50 మంది స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది జగదీష్, రాజమోహనరెడ్డి, రెడ్‌క్రాస్ సిబ్బంది పోలీసురావు, వాణి, రమణబాబు, భాను, జనకమహరాజు తదితరులు పాల్గొన్నారు.









## రిసార్ట్స్‌లో తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు

బాపట్ల, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : నూతన సంవత్సర నేపథ్యంలో మంగళగిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుబాబు ఆధ్వర్యంలో మంగళవారం బీచ్‌రిసార్ట్స్‌ను తనిఖీ చేశారు. బాపట్ల మండలం సూర్యలంక సముద్రతీరంలోని రిసార్ట్స్‌తోపాటు అడవిపల్లెపాలెంలోని రిసార్ట్స్‌ను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ రూల్స్‌కు లోబడి రిసార్ట్స్ నిర్వహించాలన్నారు. నూతన సంవత్సర వేడుకలు జరగాలని, ఇతర రాష్ట్రాల మద్యాన్ని రిసార్ట్స్‌లోకి అనుమతి ఇవ్వరాదన్నారు. ఎవరైన తీసుకొస్తే తక్షణమే తమకు సమాచారం అందించాలన్నారు. లేకుంటే రిసార్ట్స్ యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాపట్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలోని వెదుళ్ళపల్లి చెక్ పోస్ట్ వద్ద రూట్‌వాచ్ జరిపి అనుమానిత వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ పి.గీతిక, ఎస్సై ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.



బీచ్ రిసార్ట్స్‌లో తనిఖీలు చేస్తున్న మంగళగిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుబాబు, సిబ్బంది

## ఎంవిరాజుపాలెం హైస్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్

కర్లపాలెం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు కలిసి తయారు చేసిన సైన్స్ పరికరాలను ఎంవిరాజుపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. ఈసైన్స్ ఎగ్జిబిషన్‌ను మండల విద్యాశాఖాధికారి విజయశ్రీ పరిశీలించారు. విద్యార్థులను ఎంఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్‌రెడ్డి, వెంకటరాజు, వేణుమాధవ్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ఎంఈవో-2 విజయశ్రీ

### గుళ్ళపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో...

చెరుకుపల్లి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని గుళ్ళపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవోలు నవీన్‌కుమార్, లాజర్‌లు సైన్స్ ప్రదర్శన పరిశీలించి విద్యార్థులను వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ప్రదర్శన వలన విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుందని ఎంఈవో లాజర్ చెప్పారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న ఎంఈవోలు నవీన్‌కుమార్, లాజర్



పోటుమెరక రెవెన్యూసదస్సులో అర్జీలను పరిశీలిస్తున్న తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు



నడింపల్లిలో అర్జీలను స్వీకరిస్తున్న తహసీల్దార్ సీహెచ్ పద్మావతి

# ప్రజల సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

రేపల్లె, డిసెంబరు 31 : ప్రజల భూహక్కుల సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూసదస్సులు అని తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పోటుమెరక గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. పంచాయతీపరిధిలోని కొంతమంది రైతులు అడంగల్లో తప్పులు పడ్డాయని, రికార్డుల ప్రకారం చూసుకుంటే భూమి తక్కువ చూపెడుతున్నాయని,తదితర అక్వా రొయ్యల చెరువుల సమస్యలు తహశీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రేపల్లె రామాంజనేయులు, రేపల్లె బసవపున్నయ్య, దేవదాయ శాఖ ఈవో మేకా సాంబశివరావు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

### నడింపల్లిలో...

చెరుకుపల్లి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : మండలంలోని నడింపల్లిలో జనవరి 1వ తేది నుంచి నిర్వహించనున్న భూరీసర్వే కార్యక్రమానికి సంబంధించి నడింపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ గ్రామ సదస్సు నిర్వహించారు. గ్రామస్తుల నుంచి తహసీల్దార్ పద్మావతి అర్జీలను స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క అర్జీ పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యేమినేని సుబ్బారావు, ఇన్‌చార్జ్ వీఆర్‌వో రమేష్, బాపట్ల జిల్లా తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు గోగినేని వసుధ, గూడవల్లి నడింపల్లి సాగునీటి సంఘాల ప్రెసిడెంట్ గోగినేని రామాంజనేయులు పాల్గొన్నారు.

### నందిరాజుతోటలో...



నందిరాజుతోట గ్రామంలోని రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న బాపట్ల తహసీల్దార్ సలీమా

బాపట్ల రూరల్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలం నందిరాజుతోట గ్రామసచివాలయం వద్ద మంగళవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భగా తహసీల్దార్ సలీమా మాట్లాడుతూ భూమి కొలతలలో తేడాలు, సర్వేనెంబర్లలో మార్పులు, వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్యలు, భూవిస్తరణలో తేడాలు, కబ్జాలతో కోల్పోయిన భూములు, అసైన్డ్‌భూముల పరధీనం తదితర సమస్యలు గురించి వినతులు సేకరించి నిర్ణీత సమయంలో పరిష్కారం చేస్తామని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ లక్ష్మీ నారాయణ, పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, వీఆర్వో షేక్.కాలేషా తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ఆరోగ్యంగా తీర్చిదిద్దటమే లక్ష్యం

రేపల్లె, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలను, తల్లులను ఆరోగ్యంగా తీర్చిదిద్దటమే లక్ష్యమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శివజ్యోతి అన్నారు. 10వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో నూతన సంవత్సర సందర్భంగా ముందస్తుగా కేక్ కట్ చేసి మంగళవారం మిఠాయిలను పంచిపెట్టారు. ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ బొర్రా తబిత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ సెంటర్‌లో కేక్ కట్‌చేస్తున్న సూపర్‌వైజర్ శివజ్యోతి

## వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా లవకుమార్

వేమూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా వేమూరు గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు కోగంటి లవకుమార్ నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షులు జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా పార్టీ కమిటీని ప్రకటించారు. కేంద్ర కార్యాలయం నుంచి సంబంధించిన నియామక పత్రాన్ని మంగళవారం లవకుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, జిల్లాలో పార్టీ పటిష్టతకు తనవంతు కృషి చేస్తానన్నారు. తనను ఉపాధ్యక్ష పదవికి సిఫారసు చేసిన పార్టీ పెద్దలకు సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీలు

● రావినూతలలో 8 నుంచి నిర్వహణ

మేదరమెట్ల, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి కప్ క్రికెట్ పోటీలు అంటే గుర్తుకు వచ్చే రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్. వారి ఆధ్వర్యంలో శ్రీ భమర సంక్రాంతి కప్-2025 పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కారుసాల నాగేశ్వరరావు(బాబు), మోపర్తి శేషారావు తెలిపారు. జనవరి 8 నుంచి 15వ తేదీ వరకు 31వ అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీభమర సంక్రాంతి కప్-2025 పోటీలలో ప్రథమ స్థానం సాధించిన జట్టుకు రూ.3లక్షలు, ద్వితీయ బహుమతిగా రూ.2 లక్షలు, తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.లక్ష బహుమతిని అందజేయడంతో పాటు బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ ఫీల్డర్, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌కి ఆటగాళ్లను ఎంపిక చేసి బహుమతులు అందజేస్తారు. పోటీలలో పాల్గొనే ఆటగాళ్లకు ఉచిత వసతి భోజన సదుపాయం కల్పించనున్నారు. టర్ఫ్ పిచ్‌పై జరిగే ఈ పోటీలలో పలు రాష్ట్రాల జట్లు హాజరవుతున్నట్లు తెలిపారు. అసోసియేషన్ సభ్యు లు రామినేని శ్రీనివాసరావు, మోపర్తి లక్ష్మీనారాయణ, యడ్లపల్లి నరసింహారావు, కారుసాల సుబ్బయ్య, చేబ్రోలు నాగేశ్వరరావు, బ్రహ్మానందం పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగించుకోవాలి

● తహసీల్దార్ సిద్ధార్థ

కొల్లిపర, డిసెంబరు 31 ( ఆంధ్రజ్యోతి ) : గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగించు కోవాలని తహసీల్దార్ సిద్ధార్థ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దావులూరులో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని రికార్డులను పరిశీలించారు. రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడం కోసం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు తమ సమస్యలను దరఖాస్తు ద్వారా అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించటానికి వీలుకలుగుతుందన్నారు. దావులూరు రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి 12 దరఖాస్తులు వచ్చాయని వాటిని విచారణ చేసి త్వరలో పరిష్కరించనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పద్మావతి, ఆర్ఐ కిశోర్ వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నందివెలుగు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం

● మంత్రి మనోహర్



లబ్ధిదారుడికి పింఛన్ అందిస్తున్న మంత్రి మనోహర్, పక్కన సర్పంచ్ పవన్‌కుమార్

తెనాలి రూరల్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని నందివెలుగు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందివెలుగులో పాల్గొన్న మంత్రి మనోహర్ అధికారులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ సొమ్మును అందించి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామంలో రోడ్ల దుస్థితిని, పారిశుధ్యం, రేషన్ కార్డులు, పింఛన్, అనారోగ్యసమస్యలతో ఆపరేషన్‌కు సాయం అందించాలంటూ పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వారు తెలిపిన ప్రతి సమస్యను పరిష్కరించేలా చూస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూళిపాళ్ల పవన్‌కుమార్, ఎంపీడీవో అత్తోట దీప్తి, పలు శాఖల అధికారలు, సిబ్బంది, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 3,4,5 వార్డులో మంత్రిమనోహర్ పర్యటించారు. పింఛన్ అర్హులైన లబ్ధిదారులకు నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్ల వాటిని పింపణీ చేశారు. ఈ సందర్భంగా వార్డులో సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పలుశాఖల అధికారులు, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణకు మరింతగా పాటుపడండి

● డీఎస్పీ జనార్ధనరావు

తెనాలి, మారీసుపేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది కేసుల సంఖ్య గణనీయంగా తగ్గిందని రాబోయే కాలంలో మరింత నేరనియంత్రణకు కృషి చేయాలని డీఎస్పీ జనార్ధనరావు అన్నారు. మంగళవారం పట్టణ త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో సాధారణ పరిశీలనలో భాగంగా డీఎస్పీ జనార్ధనరావు స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించి, పెండింగ్ కేసుల వివరాలను సీఐ రమేష్‌బాబును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరంలో కేసుల సంఖ్య కొంత తగ్గుముఖం పట్టిందన్నారు. త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 320 కేసులు నమోదు కావడం జరిగిందన్నారు. నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టామని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముందుగా త్రీటౌన్ సీఐ ఎస్ రమేష్‌బాబు, ఎస్సై ప్రకాశరావు, సిబ్బంది డీఎస్పీకి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో సీఐ రమేష్‌బాబు, ఎస్సై ప్రకాశరావు, సిబ్బంది పాల్గొన్నారు.



స్టేషన్‌లోని రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ జనార్ధనరావు, సీఐ రమేష్‌బాబు

## వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కొల్లిపర, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు దేవాలయాల్లో మంగళవారం 2024 సంవత్సరానికి గుడ్‌బై చెబుతూ 2025 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. వల్లభాపురం, మున్నంగి, తూములూరు, అత్తోట, దావులూరు గ్రామాల్లోని దేవాలయాల్లో, సాయిబాబా మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మండల కేంద్రం కొల్లిపర శ్రీ షిర్డిబాబా మందిరంలో సాయిబాబాను పండితులు ప్రత్యేక అలంరించడంతో భక్తులు కనులారా వీక్షించారు. మహిళలు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ తమ ఇళ్ల ముంగిట రంగు, రంగులతో ముగ్గులు తీర్చిదిద్దారు.

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి : ఎంపీడీవో

కొల్లిపర, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యమని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ఉల్లాస్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ నిరక్షరాస్యత కారణంగా వివిధ పథకాల్లో లబ్ధిదారులు మోసాలకు గురవుతున్నారన్నారు. మహిళలు చదువు కోవడం వలన ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి ప్రతాప్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ భార్గవ్, పంచాయతీరాజ్ ఏఈ అవుతు సాంబిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి, మండల కో-ఆర్డినేటర్ మర్రెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.


## ప్రజలపై విద్యుత్ భారం మోపొద్దు

తెనాలి అర్బన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రజలపై విద్యుత్ భారం మోపొద్దని విద్యుత్ సంస్కరణలను రద్దు చేయాలని సిఐటియు నాయకులు కె.బాబుప్రసాద్ డిమాండ్ చేశారు. చెంచుపేటలోని ట్రాన్స్ కో ఈఈ కార్యాలయం వద్ద మంగళవారం ఆందోళన చేశారు. ప్రైవేటీకరణ వల్ల ఏర్పడే సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, మహారాష్ట్రలో ఇలాగే చేసి ప్రభుత్వం ఇబ్బందులు పడిందని చెప్పారు. అధాని కంపెనీ నుండి విద్యుత్ కొని ఆ భారాన్ని ప్రజలపై వేయడం సరికాదన్నారు. స్మార్ట్ మీటర్ల కొనుగోలులో కూడా అవినీతి ఉందని విచారణ చేయాలని కోరారు. చండీఘర్ విద్యుత్ ఉద్యోగుల పోరాటానికి అంతా మద్దతు తెలుపుతున్నారని, రాష్ట్రంలో కూడా పార్టీలకు అతీతంగా విద్యుత్ సంస్కరణలు ఎదుర్కోవాలన్నారు. ఈఈ చిరంజీవి, ఏడీఈ అశోక్‌కుమార్‌లతో విద్యుత్ సంస్కరణలపై చర్చించారు. హుస్సేన్‌వలి, శివనాగేశ్వరరావు, ధనలక్ష్మి, రవికుమార్, సాంబశివరావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

పొన్నూరుటౌన్, డిసెంబరు31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నిడుబ్రోలు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మంగళవారం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థులను ఆకట్టుకుంది. పొన్నూరు పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొని పలు సైన్స్ నమూనా అంశాలను ప్రదర్శించారు. సైన్స్ ఫెయిర్, క్విజ్ ప్రోగ్రాంలో విజేతలను ఎంపిక చేసి బహుమతులను ప్రదానం చేశారు. వ్యక్తిగత విభాగంలో వి అనిల్ కుమార్‌కు ప్రథమ బహుమతి లభించింది. గ్రూప్ విభాగంలో సిహెచ్ నాగసాయి ఎం నాగరాజు ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఉపాధ్యాయ విభాగంలో ఎం సౌజన్య 5వ వార్డు హై స్కూల్ ఉపాధ్యాయురాలు ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి మండల నోడల్ ప్రధానోపాధ్యాయుడు శేష తల్ప సాయి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి శివలక్ష్మి న్యాయ నిర్ణేతలుగా పిబిఎన్ కళాశాల అధ్యాపకులు మాధవి ఉషారాణి ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో మెడల్స్



మేకల ఆనందరావు, రవికుమార్

బాపట్ల,డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో 60 సంవత్సరాల విభాగంలో మేకల ఆనందరావు రెండు సిల్వర్స్ మెడల్స్, ఒక బ్రౌంజిమెడల్ సాధించాడు. అదేవిధంగా మేకల రవికుమార్ 45 సంవత్సరాలు పైబడిన విభాగంలో మూడు సిల్వర్స్ మెడల్స్ ఒక బ్రౌంజ్ మెడల్ సాధించారు. ఈ విధంగా మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరిచిన వీరు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు కేరళలో జరిగే జాతీయ స్థాయి ఆటల పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారు. వీరిని పలువురు అభినందించారు.


2025
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
స్వర్గీయ గొట్టిపాటి
హనుమంతరావు గారు
మాజీ మంత్రివర్యులు
ప్రపంచం మెచ్చిన పరిపాలనాదక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి,
మానవతావాది, జనసేనాని, డిప్యూటీ సియం
శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గారికి,
ఆపదలో ఉన్న కార్యకర్తలకు ఆపద్బాంవుడు, భవిష్యత్ ముఖ్యమంత్రి
శ్రీ నారా లోకేష్ బాబు గారికి,
అన్న NTR గారాల పట్టి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు
శ్రీమతి పురంధరేశ్వరి గారికి...
ఆరంభంలో మార్టూరు... ఆపై అద్దంకి నియోజకవర్గ ప్రజల జేజేలతో
ఓటమి ఎరుగని నేతగా ముందుకు సాగుతూ, నేడు మంత్రిగా
రాష్ట్ర ప్రజల మద్దతుతో పాటు గౌ॥ శ్రీ చంద్రబాబునాయుడు గారి
ప్రత్యేక మన్ననలు పొందిన రాజనీతిజ్ఞుడు, రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
మీ...
కామేపల్లి లక్ష్మీప్రసాద్
కామేపల్లి గ్రానైట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్సు
జొన్నతాళి, మార్టూరు మండలం





# పాలనను.. పట్టాలెక్కిస్తున్నాం



గత ఐదేళ్లలో అంతటా దోపిడీ.. విధ్వంసం

ఎన్డీఏ పాలనలో రైతులకు అన్నీ మంచిరోజులే

పేదల జీవితాల్లో వెలుగులతోనే నిజమైన సంక్షేమం

యలమందలలో సాదాసీదాగా చంద్రబాబు పర్యటన

పిడుగురాళ్ల వైద్య కళాశాలను వచ్చే ఏడాది ప్రారంభిస్తాం

నరసరావుపేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ల వైసీపీ పాలనంతా అరాచకం.. విధ్వంసం.. అక్రమాలే. ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయం. ముఖ్యమంత్రి వస్తున్నారంటే చెట్లు కొట్టేసి, పరదాలు కట్టి, జనాన్ని బలవంతంగా తరలించారు. జీవితంలో ఎప్పుడూ చూడని విధ్వంసం ఐదేళ్లలో చూశాను. అన్ని వ్యవస్థలను దోపిడీ చేసి ధ్వంసం చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను దారి మళ్లించేశారు. ఇలా రాష్ట్రంలో గాడి తప్పిపోయిన పాలనను పునరుద్ధరిస్తున్నాను. ఆరు నెలలుగా పాలనను పట్టాలెక్కిస్తున్నాను.. అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. జనవరి నెల పింఛన్‌ను ఒకరోజు ముందుగా మంగళవారం ముఖ్యమంత్రి స్వయంగా పంపిణీ చేసేందుకు పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలోని యలమందల గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని రామాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక.. పేదల సేవలో..కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలతో రాష్ట్రం నష్టపోయిన విధానం గురించి వివరించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలు ఇళ్ల నుంచి స్వేచ్ఛగా బయటకు వచ్చే పరిస్థితులు కూడా లేవన్నారు. గత సీఎం జగన్‌లా కాకుండా తాను సాదాసీదాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు చూసుకోవడమే తన బాధ్యతన్నారు. పేదరికం లేని సమాజం స్థాపించాలని, కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకుని వృద్ధిలోకి తీసుకురావాలన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తున్నామన్నారు. అధికారంలోకి రాగానే చెత్తపై పన్నును రద్దు చేశామని, చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తివేశామన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో తీసుకెళ్లే బాధ్యత తీసుకున్నట్లు చెప్పారు. గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుం టున్నామన్నారు. ఎన్డీఏ పాలనలో రైతులకు అన్నీ మంచిరోజులేనని చెప్పారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంట ల్లోనే వారి ఖాతాల్లో డబ్బు వేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు ఎలాంటి కష్టాల రాకుండా చూసుకుంటామని తెలిపారు.

### గోదావరితో తెలుగుతల్లికి జలహారతి

కూటమి ప్రభుత్వం నీటి భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు చెప్పారు. గోదావరి జలాలతో తెలుగుతల్లికి జలహారతి పడతామన్నారు. నదుల అనుసందానంతో నీటి కొరత తీర్చి, కరువు లేకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వరదలతో గోదా వరి నుంచి 3 వేల టీఎంసీల నీరు సము ద్రంలోకి వృథాగా పోతోందని, 300 టీఎంసీలని ఒడిసి పట్టి పల్నాడు జిల్లా మీదగా బనకచర్లకు తరలిస్తే రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుందన్నారు. ఈ దిశగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.

### త్రికోటేశ్వరస్వామికి పూజలు

యలమందల గ్రామంలో పర్యటన అనంతరం చంద్రబాబు రోడ్డుమార్గంలో కోటప్పకొండకు వెళ్లారు. కొండపై శ్రీత్రికోటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి ప్రసాదం, వస్త్రాన్ని అర్చకులు చంద్రబాబుకు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. కోటప్పకొండలో అభివృద్ధిపై అధికారులు, దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అరవిందబాబుతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చర్చించారు. నిలిచిపోయిన రోప్ నిర్మాణాన్ని గుర్తు చేసి, పాతకోటేశ్వరస్వామి దేవాలయానికి సోపాన మార్గం నిర్మించాలని కోరారు. కోటయ్య తిరునాళ్లకు నిధులు కేటాయించాలని కోరగా చంద్రబాబు సానుకూ లంగా స్పందించారు. అంతకముందు అర్చకులు, ఈవో చంద్రశేఖరరావు ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఆలయ ట్రస్టీ రామకృష్ణ కొండలరావుతో పాటు డాక్టర్ కోడెల శివరాం తదితరులు పాల్గొన్నారు.




యలమందలలో జరిగిన ప్రజావేదిక సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, చిత్రంలో మంత్రి గొట్టిపాటి రవి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు తదితరులు

## సామాన్యుడిలా.. సీఎం

పరదాలు కట్టలేదు.. నిర్బంధాలు లేవు

యలమందల గ్రామానికి మంగళవారం సీఎం చంద్రబాబు వచ్చారు. అయినా.. గ్రామంలో అసాధారణ భద్రత లేదు. పోలీసులు హడావుడి చేయలేదు. అధికారులు, నేతల హడావుడి లేదు. బారికేడ్లు లేవు. పరదాలు కట్టలేదు. ముందస్తు అరెస్టులు లేవు, గృహ నిర్బంధాలు లేవు. ఎక్కడా చెట్లను నరకలేదు. సామాన్యుడిలా ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామంలో పర్యటించారు. లబ్ధిదారుల ఇళ్లకు నడుచుకుంటూ వెళ్లారు. లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించారు. వారి మంచి చెడు తెలుసుకున్నారు. వారి భవిష్యత్‌కు భరోసా ఇచ్చారు. పింఛన్ నగదును స్వయంగా అందజేసి వారి గుండెల్లో ఆనందాన్ని నింపారు. మొత్తంమీద గ్రామ వీధుల్లో పర్యటిస్తూ కనిపించినవారిని పలకరిస్తూ అచ్చం ఆ గ్రామపెద్దలా ఊర్లో ముఖ్యమంత్రి పర్యటించారు. మహిళలు అబ్బురపడ్డారు. యువతీయువకులు చంద్రబాబుతో ఫొటోలు తీసుకున్నారు. కొందరు సెల్ఫీలు తీసుకుని మురిసిపోయారు. గ్రామంలోని రామాలయానికి వెళ్లి పూజలు చేశారు. ముఖ్యమంత్రి తమ వీధిలోకి వచ్చి తమను స్వయంగా పలకించడంతో గ్రామస్తులు ఆనందంలో మునిగిపోయారు.



గ్రామస్తులకు అభివాదం చేస్తున్న చంద్రబాబు



చంద్రబాబుతో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే అరవిందబాబు



# సరికొత్త.. కాంతులు

అంతటా నూతన సందడి

2024కు వీడ్కోలు.. 2025కు స్వాగతం

పోలీసుల తనిఖీలు.. ఎక్కడికక్కడ డ్రంకెన్‌డ్రైవ్

అర్ధరాత్రి చర్చలు, ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు

బాపట్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పల్లె.. పట్టణం అన్న తేడా లేకుండా అంతటా నూతన సంవత్సర సందడి నెలకుంది. మంగళవారం అర్ధరాత్రి 2024 సంవత్సరానికి వీడ్కోలు చెప్తూ.. 2025 సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. యువకులు నయా జోష్‌తో సందడి చేశారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి బాణసంచా కాల్చారు. యువకులు ద్విచక్ర వాహనాలపై సంచరిస్తూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ కేరింతలు కొట్టారు. విద్యా సంస్థల్లో నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ముఖ్య ఆలయాలు, చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయాలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా ప్రార్థనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. చర్చిల్లో క్యాండిల్స్ వెలిగించి భక్తిశ్రద్ధలతో ఏసును కీర్తించారు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. వ్యాపార, విద్యా సంస్థలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. కొనుగోలుదారులతో స్వీట్స్ దుకాణాలు, బేకరీలు కిటకిటలాడాయి.

### కడగండ్లు దాటుకుని..

ఊహించని ఉపద్రవాలు వాటి తాలూకూ నష్టాలు, కడగండ్లను అధిగమించి నేడు కాంతులీనే కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టిందేకు ప్రజలు సిద్ధమయ్యారు. చేదు జ్ఞాపకాలను వదిలించుకుని, తీపి గుర్తులతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్నారు. గడిచిన ఐదేళ్లలో పాలకుల నిర్లక్ష్యంతో ఎక్కడ చూసినా గుంతల మయంగా మారిన రోడ్లు.. ప్రమాదాలు ప్రజలు వేధించాయి. కూటమి ప్రభుత్వం రాకతో రహదారుల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఇసుక దోపిడీతో నిర్మాణ కార్మికుల ఉపాధి కోల్పోగా, కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక పాలసీతో వారికి చేతి నిండా పని దొరికింది. రాజధాని అమరావతిని పాడుబెట్టిన గత ప్రభుత్వం అక్కడ లక్షలాది మంది ఉపాధిని దెబ్బతీయగా, కూటమి ప్రభుత్వం రాకతో రాజధాని ప్రాణం పోసుకుంది. తిరిగి అక్కడ లక్షల మందికి ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయి. వంట గ్యాసు భారం మోయలేని జనసామాన్యంపై ఉచిత గ్యాస్ సిలిండర్ ఊరట నిచ్చింది. వచ్చే ఏడాది మరో రెండు సిలిండర్లు రానుండడంతో వారు ఆనందంగా ఉన్నారు. పింఛన్లను ఒక్కసారిగా భారీ మొత్తంలో పెంచడమే కాకుండా, టంచనుగా ఇస్తుండడంతో పింఛనుదారుల ఆనందానికి అవదులు లేవు. సమాజంలో అన్ని వర్గాలు గతం తాలూకూ ఇబ్బందులు, కష్టాల నుంచి బయట పడి సంతోషంగా ఉన్నారు. దీంతో చిన్నా పెద్ద అన్న తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారు.



గుంటూరు బ్రాడీపేట సాయిబాబా గుడిలో భక్తులు



గుంటూరు: పునీత ఆగ్నేసమ్మ దేవాలయంలో క్యాండిల్స్ వెగిలిస్తున్న భక్తులు

### భారీగా మోహరించిన పోలీసులు

నూతన సంవత్సరం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ఎక్కడికక్కడ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల ఎస్పీలు సతీష్‌కుమార్, శ్రీనివాసరావు, తుషార్‌డూడీల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నుంచే పోలీసులు భారీగా ఎక్కడికక్కడ మోహరించారు. గుంటూరు, బాటప్ల, నరసరావుపేటతో పాటు ప్రధాన పట్టణాలు, మండల కేంద్రాల్లోని ప్రధాన కూడళ్లలో పికెట్లు ఏర్పాటు చేశారు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ కేరింతలతో ద్విచక్ర వాహనాలపై యువత చేస్తున్న విన్యాసాలకు చెక్ పెట్టారు. మందుబాబులు వాహనాలపై రెచ్చిపోకుండా ఎక్కడికక్కడ డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించి కట్టడి చేశారు. పెద్ద సంఖ్యలో పోలీసులు రోడ్లపై మోహరించడంతో యువకుల అతివేగానికి బ్రేక్ పడింది. మరోవైపు లాడ్జీలు, హోటల్స్, అతిథి గృహాలపై కూడా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.

### చీర్స్‌తో వేడుకలు

నూతన సంవత్సరానికి చీర్స్‌తో స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం నుంచి పెద్దఎత్తున మద్యం అమ్మకాలు జరిగాయి. మందు పార్టీలతో న్యూ ఇయర్ వేడుకలను యువత పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. గత ఏడాది ఉమ్మడి గుంటూరు జిల్లాలో రూ.249.69 కోట్ల మద్యం అమ్మకాలు జరగ్గా ఈ ఏడాది అంతకంటే ఎక్కువగానే జరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.
















మాట్లాడుతున్న పీడీ రవికుమార్

## డ్వాక్రా మహిళలకు కొరమేను పెంపకం యూనిట్లు

### వెలుగు పీడీ రవికుమార్

ఒంగోలు నగరం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): కొరమేను చేపల పెంపకం ద్వారా పొదుపు సంఘాల మహిళలు నికరమైన లాభాలను గడించి ఆర్థిక పరిపుష్టిని సాధించవచ్చని వెలుగు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ తేళ్ల రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఒంగోలులోని వెలుగు శిక్షణ కేంద్రంలో కొరమేను చేపల పెంపకంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొరమేను చేపల పెంపకం యూనిట్లను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసేందుకు మహిళలు ముందుకు రావాలన్నారు. ఇందుకు తగిన సహకారం అందించేందుకు రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ, ఉదయ్ ఆక్వా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని చెప్పారు. ఏడాదిలో మూడు సార్లు పంటను తీయవచ్చన్నారు. ఈ యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకుల నుంచి పీఎంఎఫ్‌ఎంఈ ద్వారా రుణాలు ఇప్పించనున్నామని పీడీ తెలిపారు. సీడ్, ఫీడ్, యూనిట్ నిర్వహణ, మార్కెటింగ్ వంటి సహకారం ఉదయ్ ఆక్వా సంస్థ అందిస్తుందని వెల్లడించారు. సమావేశంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి.డేవిడ్, ఉదయ్ ఆక్వా మేనేజింగ్ డైరెక్టర్ ఉదయ్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నిరసన

టంగుటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను మాలలు అడ్డుకొని మాదిగల అభివృద్ధికి విఘాతం కలిగిస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకుడు బక్కా తిరుమల రావు మాదిగ అన్నారు. రిజర్వేషన్ల వర్గీకరణను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక సచివాలయం-2 వద్ద నిరసన చేపట్టారు. తిరుమలరావు మాట్లాడారు.

# ఎల్లుండి నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

- జిల్లాలో 24 కళాశాలల్లో 4,145 మందికి లబ్ధి

ఒంగోలు విద్య, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కూటమి ప్రభుత్వం శుభవార్తచెప్పింది. ఇప్పటి వరకు పాఠశాల విద్యార్థులకు మాత్రమే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ జూనియర్‌కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో అత్యధికశాతం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలు, అల్పాదాయ వర్గాలకు చెందిన కుటుంబాల పిల్లలే అత్యధికం. ఈ వర్గాల పిల్లలు కళాశాలలకు రెగ్యులర్‌గా హాజరయ్యేందుకు వీరికి పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 4145మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. రాష్ట్రంలో 475 ప్రభుత్వ జూనియర్‌కళాశాలల్లో ఈ పథకం ప్రారంభం అవుతుండగా జిల్లాలో 24 కళాశాలల విద్యార్థులు మేలు జరగనుంది. ఇంటర్ మొదటి సంవత్సరం 2145 మంది, ద్వితీయ సంవత్సరం 2000 వేల మంది చదువుతున్నారు. జిల్లాలో ఇప్పటికే మద్దిపాడు, చీమకుర్తి, టంగుటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో దాతల సహకారంతో ఇప్పటికే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. తాజాగా ప్రభుత్వ నిర్ణయంతో జిల్లాలోని అందరూ విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం అందించనున్నారు.

### ఎయిడెడ్‌కు నో

ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం నో చెప్పింది. ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న ప్రభుత్వం కళాశాలల విద్యార్థులకు ఖమాత్రం మొండి చేయ్యి చూపించింది. ఫలితంగా ఒంగోలులోని ఎబిఎం జూనియర్ కళాశాల, గిద్దలూరులోని ఎఎస్‌పి జూనియరన్ కళాశాలల్లో చదువుతున్న 300 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందకుండా పోయింది.

### ఏర్పాట్లు పూర్తి

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాలల్లో మధ్యాహ్నభోజన పథకం అమలుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు అందించే కుకింగ్ ఏజెన్సీలల ద్వారానే కళాశశాలల విద్యార్థులకు భోజనం అందిస్తారన్నారు. జనవరి 1నుంచి ప్రారంభించాలని విద్యాశాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసినా 3వతేదీ నుంచి అమలు చేయాలని ఇంటర్ విద్యా డైరెక్టర్ ఆదేశించారని తెలిపారు. మార్చి 1 నుంచి ఇంటర్‌పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఫిబ్రవరి 28 వరకు మాత్రమే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడంజరుగుతుందని తెలిపారు.

## 'సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి'

గిద్దలూరుటౌన్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): అనంతపురం బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది బి.వి.శేషాద్రి పట్ల దురుసుగా ప్రవర్తించిన అనంతపురం త్రీటౌన్ సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గిద్దలూరు బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఆ మేరకు కోర్టు విధులను బహిష్కరించి మంగళవారం నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.






























# అనవసర రాద్ధాంతాల వేదికగా కౌన్సిల్

- చీరాల మున్సిపల్ సమావేశం రసాభాస
- సభను వాయిదా వేసిన చైర్మన్
- చైర్మన్ కుర్చీకి విలువలేదన్న కౌన్సిలర్ సత్యానందం
- అతన్ని సస్పెండ్ చేయాలని పట్టుబట్టిన వైసీపీ కౌన్సిలర్లు

చీరాల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : చీరాల మున్సిపల్ పాలక వర్గం ప్రజల సమస్యలకన్నా తమ వ్యక్తిగత ఆధిపత్యాలను ప్రదర్శించేందుకు కౌన్సిల్ సమావేశాలను వేదికగా చేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జరిగిన కౌన్సిల్ సమావేశాలన్నీ దాదాపు అదే రీతిన (ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఎక్స్అఫిషియో మెంబరుగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన సమావేశం తప్ప) జరుగుతున్నాయి. తాజాగా మంగళవారం చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశం కూడా అదే వరసతో రసాభాసగా మారింది. అజెండాలో మొత్తం 26 అంశాలు ఉన్నాయి. వాటిని సభకు తెలిపి ఆమోదం పొందే క్రమంలో 4 అంశాలు కొద్ది పాటి చర్చతో ఆమోదం పొందాయి. ప్రస్తుతం అజెండాలో పొందు పరిచిన విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన అంశాలు కాకుండా భవిష్యత్‌లో ఎవరు విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నా కారంచేడు రోడ్డులోని ఎస్ఎస్ ట్యాంక్ వద్ద ఉన్న ఉన్న మున్సిపల్ స్థలంలో ఏర్పాటు చేసేవిధంగా సవరణ చేస్తూ వంగవీటి మోహనరంగా విగ్రహ ఏర్పాటును ఆమోదించారు. తరువాత 5,6,7 అంశాలకు సంబంధించి మురుగు కాలువల్లో పూడికల తొలగింపునకు సంబంధించి కౌన్సిలర్ పాపిశెట్టి సురేష్ నిధుల వివరాలను అడిగారు. కౌన్సిలర్ మామిడాల రాములు మాట్లాడుతూ తమ వార్డు పరిధిలో వ్యాపార సమూహాలు ఎక్కువగా ఉన్నందున సంక్రాంతి పండుగ తరువాత మురుగు కాలువల్లో పూడిక పనులు చేపట్టాలని అధికారులకు చెప్తూ, దూరదూరంగా ఉన్న మ్యాన్‌హోల్స్ వద్ద మాత్రమే కాకుండా కాలువలల్లో ఉన్న పూడికను పూర్తిగా తొలగించేవిధం గా చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై కౌన్సిలర్ సత్యానందం మాట్లాడు తూ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు పారిశుధ్య చర్యలు బాగా జరుగుతున్నాయని, వాటిని వక్రీకరించవద్దన్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ, వైసీపీ కౌన్సిలర్లు ఎవరు, ఎవరిని ఏం అంటున్నారో కూడా అర్థం కాకుండా పెద్దపెద్దగా వాదులాటకు దిగారు. పార్టీలు మారావని వ్యక్తిగత ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో చైర్మన్ జంజనం మాట్లాడుతూ చైర్మన్ కుర్చీలో ఉన్నప్పుడు ఎలాంటి పక్షపాతం లేకుండా తాను వ్యవహరిస్తున్నానని సంయమనం పాటించాలని చెప్పారు. దీనిపై సత్యానందం చైర్మన్ కుర్చీకి విలువే లేదని ఒకటికి రెండుమూడు సార్లు అన్నారు. దీంతో సభలో మరలా టీడీపీ, వైసీపీ కౌన్సిలర్లు మధ్య మాటల తూటాలు పేలాయి. ఈనేపథ్యంలో కౌన్సిలర్ సత్యానందంను సస్పెండ్ చేయాలని వైసీపీ కౌన్సిలర్లు పట్టుబట్టారు. దీంతో చైర్మన్ కుర్చీని కించపరుస్తూ సత్యానందం మాట్లాడినందుకు సభను వాయిదా వేసినట్లు ప్రకటించి జంజనం సభ నుంచి వెళ్లిపోయారు. తరువాత కౌన్సిలర్లు మూడు గ్రూపులుగా బయటకు వెళ్లారు. ఆ తరువాత కొంతసేపు అధికారులు తర్జన, భర్జన పడి వారు వెళ్లిపోయారు. ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం తెలిపారు.


మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం తెలుపుతున్న కౌన్సిలర్లు, అధికారులు

### సస్పెండ్ చేయాల్సింది ఎవరు?

వాస్తవానికి ఒక కౌన్సిలర్‌ను సస్పెండ్ చేయాలంటే అందుకు కౌన్సిల్ ఆమోదం కావాలి. అందులో ఓటింగ్ జరగాలి. తద్వారా మాత్రమే ఒక కౌన్సిలర్‌ను సస్పెండ్ చేసేందుకు అవకాశం ఉంటుంది.

### గతంలో 3 నెలలు సస్పెండైన కౌన్సిలర్ సత్యానందం

గతంలో ఓ పర్యాయం కౌన్సిలర్ సత్యానందంను 3 నెలలు సభ నుంచి సస్పెండ్ చేశారు. అప్పుడు పోడియం దగ్గరకు వచ్చి పేపర్లు విసిరినందుకు తరువాత 3 నెలలు సస్పెండ్ చేశారు. అయితే అప్పట్లో వైసీపీ కౌన్సిలర్లు అత్యధికంగా ఉండడంతో ఎలాంటి బలనిరూపణ లేకుండానే సత్యానందను సస్పెన్షన్ ప్రక్రియను పూర్తి చేశారు. అయితే ప్రస్తుతం సత్యానందంను సస్పెండ్ చేయాలంటే మరలా కౌన్సిల్ సమావేశం నిర్వహించాలి. మెజార్టీ సభ్యుల ఆమోదం కావాలి. ప్రస్తుతం 33 మందిలో 14 మంది టీడీపీ, 14 మంది వైసీపీ, ఐదుగురు కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉన్నారు. దీంతో సస్పెన్షన్ ప్రక్రియపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

### కమిషనర్‌కు పరస్పరం ఫిర్యాదులు


కమిషనర్‌కు ఫిర్యాదుపత్రాన్ని అందిస్తున్న చైర్మన్ శ్రీనివాసరావు

సభలో చైర్మన్ కుర్చీకి విలువలేదంటూ కౌన్సిలర్ సత్యానందం చేసిన వ్యాఖ్యలపై అతన్ని సస్పెండ్ చేయాలని చైర్మన్ జంజనం శ్రీనివాసరావు రాతపూర్వకంగా కమిషనర్ అబ్దుల్ రషీద్‌కు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే తాము మాట్లాడే సమయంలో చైర్మన్ అమర్యాదగా మాట్లాడి, సభను వాయిదా వేసి వెళ్లిపోవడం సరికాదని, అందుకు చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ సత్యానందం, మిగిలిన టీడీపీ కౌన్సిలర్లు కమిషనర్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

### అర్థంతరంగా ఆగిన అజెండాలోని అంశాలకు ఆమోదం

సభను వాయిదా వేయడంతో అజెండాలోని మిగిలిన అంశాల ఆమోదం లేదా రద్దు లేదా వాయిదా అనేది తేలకుండానే సభ ఆగింది. కౌన్సిల్ సమావేశం నిర్వహణకు కొన్ని వేల రూపాయాలను ప్రతి నెలా ఖర్చు చేస్తున్నారు. అయితే ప్రజా సమస్యలపై కాకుండా వ్యక్తిగత రాద్ధాంతాలకు పాలకవర్గం ప్రాధాన్యత ఇవ్వడంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు.


పోతురాజుగండి వద్ద ఉన్న స్వీట్ షాపులో సందడిగా ఉన్న కొనుగోలుదారులు

## సందడిగా స్వీట్‌షాపులు

అద్దంకి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో అద్దంకి పట్టణంలో పలు దుకాణాల వద్ద సందడి వాతావరణం కన్పించింది. వారం రోజులుగా వస్త్ర దుకాణాలు రద్దీగా ఉండగా, మంగళవారం నుంచి అద్దంకి పట్టణంలోని స్వీట్ షాపులు, బేకరీలు, పూల దుకాణాలు సందడిగా మారాయి. ప్రధానంగా స్వీట్ షాపులలో నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో పెట్టుకొని పలు కొత్తరకాల స్వీట్‌లను సిద్ధం చేశారు. అద్దంకి పట్టణంలోని పోతురాజుగండి వద్ద ఉన్న నవయుగ స్వీట్స్, ఆర్టీసీ బస్టాండ్ ఎదురు ఉన్న వేంకటరమణ స్వీట్స్‌లతో పాటు పలు స్వీట్ దుకాణాల వద్ద మంగళవారం సాయంత్రం నుంచి కొనుగోలుదారులతో కిక్కిరిసి పోయాయి. న్యూ ఇయర్ కేక్‌లు కూడా పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. పూల దుకాణాల వద్ద కూడా సందడి నెలకొంది. నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.

## దండలు, శాలువాలు తీసుకురావొద్దు

**ఆ ఖర్చుతో పెన్నులు, పుస్తకాలు కొంటే**

**పేద విద్యార్థులకు ఉపయోగం**

కొత్తపేట (చీరాల), డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అందుబాటులో ఉంటారని కార్యాలయ ప్రతినిధులు మంగళవారం తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చేవారు బొకేలు, దండలు, శాలువాలు తేవద్దని సూచించారు. అలా తీసుకువద్దామనుకునేవారు ఆ ఖర్చుతో పెన్నులు, పుస్తకాలు తెస్తే అవి పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని సూచించారు. దీన్ని గమనించాలని వారు కోరారు.

## 5న మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్

అద్దంకిటౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : విదోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదివ తరగతి విద్యార్థులకు జనవరి 5 తేదీన ఆయా మండల కేంద్రాలలలో ఉదయం 10 గంటలకు స్కాలర్‌షిప్ మెరిట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలను ఆయన మంగళవారం పట్టణ అభివృద్ధి కమిటీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ టెస్ట్‌లో అద్దంకి, పంగులూరు, ఇంకొల్లు మండలాల్లోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో విద్యార్థినీవిద్యార్థులు సుమారు 300 మంది హాజవుతారని తెలిపారు. ఉదయం 9.30 గంటలకు పరీక్ష కేంద్రాలలలో ఉండాలని తెలిపారు. జనవరి 5న అద్దంకిలోని బాలుర ఉన్నత పాఠశాలలో మెరిట్ టెస్ట్ జరుగుతుందని వీరనారాయణ తెలిపారు. కార్యక్రమంలో మన్నం త్రిమూర్తులు, తాళ్లూరి బాబూరావు, రత్తయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని మహిళ మృతి


రమాదేవి మృతదేహం

అద్దంకి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు దాటుతున్న మహిళను టిప్పర్ ఢీకొని మహిళ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెం దింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. అద్దంకి మండలంలోని వెంపరాలకు చెందిన వజ్జా రమాదేవి (45) మంగళవారం పట్టణంలోని ఆ ర్టీసీ బస్టాండ్ వద్ద రోడ్డు దాటుతుండగా మేదరమెట్ల వైపు నుంచి వస్తున్న టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ రమాదేవిని 108 వాహనంలో ఒంగోలు ప్రైవేటు వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైసీపీ పర్చూరు ఇన్‌చార్జిగా మధుసూదన్ రెడ్డి

పర్చూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జిగా మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి తనయుడు గాదె మధుసూదన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఇ ప్పటి వరకు ఇన్‌చార్జిగా ఎన్ఆర్ఐ యడం బాలాజీ కొనసాగుతున్న తరుణంలో సమన్వయ కర్తను మార్పు చేస్తూ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశంగా మారింది.

## అమ్మ వద్దకు వెళ్లను

- పురుగుల మందు తాగిన కుమార్తె
- చీరాల బస్టాండ్‌లో ఘటన
- ఏరియా వైద్యశాలలో చికిత్స

చీరాలటౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లో ఉంటున్న తల్లి వద్దకు వెళ్లనని, అమ్మమ్మ వద్దే ఉంటానని యువతి చీరాల బస్టాండ్‌లో పురుగు మందు తాగింది. దీంతో పలువురు ప్రయాణికులు గమనించి చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. అందిన వివరాల ప్రకారం.. బాపట్ల వైఎస్సార్ కాలనీకు చెందిన పగడ వెంకటరమణ తండ్రి వెంకటేశ్వర్లు మృతితో ఇంటర్ సెకండియర్ మధ్యలో ఆపేసింది. ఈక్రమంలో తల్లి మరియమ్మ కొంతకాలంగా హైదరాబాద్‌లోని ఓల్డేజీ హోంలో పని చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. అయితే చాలా కాలంగా కుమార్తె వెంకట రమణ కూడా తల్లి వద్దే ఉంది. సుమారు రెండు నెలల కిందట చినగంజాంలోని అమ్మమ్మ రత్తమ్మ వద్దకు వచ్చింది. ఈక్రమంలో మంగళవారం తల్లి వద్దకు పంపేందుకు చిన్నాన్న వెంకటశివారెడ్డి చీరాల బస్టాండ్‌లో దించి వెళ్లారు. అయితే తల్లి వద్దకు వెళ్లేందుకు అయిష్టంగా ఉన్న వెంకట రమణ పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న పురుగు మందును బస్టాండ్‌లోనే తాగింది. కొద్ది నిమిషాలకే పెద్ద ఎత్తున వాంతులు చేసుకుంటున్న ఆ యువతిని గ్రహించిన స్థానికులు 108 సహాయంతో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈక్రమంలో బంధువులు చేరుకుని సపర్యలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

## మృతదేహం కోసం రాస్తారోకో

అద్దంకి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : గుండ్లకమ్మ నదిలో దూకి గల్లంతైన కొల్లూరి హనుమాయమ్మ మృతదేహం లభ్యం కాకపోవడంతో మంగళవారం కుటుంబ సభ్యులు, బంధువులు గుండ్లకమ్మ బ్రిడ్జి వద్ద ఆందోళనకు దిగారు. దీంతో దర్శి రోడ్డులో బ్రిడ్జికి రెండు వైపులా వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోయాయి. హనుమాయమ్మ శనివారం రా త్రి గుండ్లకమ్మ నదిలోకి దూకింది. మూడు రోజులుగా గుండ్లకమ్మ నదిలో గాలిస్తున్నప్పటికీ ఇంకా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో కుటుంబసభ్యులు మంగళవారం ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న సీఐ కృష్ణయ్య ఆందోళన చేస్తున్న హనుమాయమ్మ కుటుంబసభ్యులతో మాట్లాడి ఆందోళన విరమింపచేశారు.


కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సీఐ కృష్ణయ్య


ప్రత్యేక పూజలు చేస్తున్న ఆర్డీవో శ్రీనివాసరావు దంపతులు

## శింగరకొండలో గుంటూరు ఆర్డీవో పూజలు

అద్దంకి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : శింగరకొండలో గుంటూరు ఆర్డీవో కమ్మ శ్రీనివాసరావు దంపతులు, కుటుంబ సభ్యులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం పూజారులు శ్రీనివాసరావు దంపతులను ఆశీర్వదించారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత


విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న కృష్ణారెడ్డి

అద్దంకిటౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదివ తరగతి విద్యార్థులకు మంగళవారం బూచేపల్లి సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం బూచేపల్లి సుబ్బారెడ్డి, వెంకాయమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్, ఆల్ ఇన్ వన్ అందజేశారు. ఈ పుస్తకాలను బీవీ కృష్ణారెడ్డి సహకారంతో పదివ తరగతి చదువుతున్న 164 విద్యార్థులకు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం పెంట్యాల గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

మార్టూరు : కోలలపూడి జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ప్రధానోపాధ్యాయులు మోరపాకుల వెంకటస్వామి, రమేష్ చక్రవర్తి వర్థంతి సందర్భంగా 10 వతరగతి విద్యార్థులకు సర్పంచ్ ఎం.సతీష్‌కుమార్ స్టడీమెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కందిమళ్ల రామకోటేశ్వరరావు, రంగబాబు, ఉపాధ్యాయులు రామకోటేశ్వరరావు, రవి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారానికి చర్యలు


అర్జీలను తీసుకుంటున్న తహసీల్దార్ శ్రీచరణ్

అద్దంకి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శ్రీచరణ్ అన్నారు. పట్టణంలోని గాజులపాలెం సచివాలయంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సులో మొత్తం 9 అర్జీలు అందాయి. కార్యక్రమంలో ఆర్ఐ శంకర్, మండల సర్వేయర్ శ్రీలక్ష్మి, దేవాదాయశాఖ ఈవో శైలేంద్రకుమార్ పాల్గొన్నారు.

## శబరిమలకు తరలిన భక్తులు

పర్చూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : అయ్యప్ప దీక్షధారులు మంగళవారం శబరిమలమకు బయలుదేరారు. తొలుత అద్దంకి నాంచారమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. బంధుమిత్రులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి సాయంత్రం కాలినడకన బయలు దేరి స్థానిక ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసుకున్న వాహనంలో శబరి మలకు వెళ్లారు.

## నీటి కుంట పనుల పరిశీలన


నీటి కుంటను పరిశీలిస్తున్న ఏపీడీ

బల్లికురవ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముక్తేశ్వరంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అమృత్ సరోవర్ నీటి కుంట పనులను మంగళవారం ఉపాధిహామీ పథకం ఏపీడీ కోటయ్య నాయక్ పరిశీలించారు. నీటికుంట పనులు పూర్తయితే ప్రజలందరికీ ఉపయోగంగా ఉంటుందన్నారు. నేల గట్టిగా ఉన్నందున నీటికుంట తవ్వకం పనులు ఆలస్యం అవుతున్నాయని కూలీలు తెలిపారు. ఇన్‌చార్జి ఏపీవో రమాదేవి పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో కుసుమ కుమారితో కార్యాలయంలో చర్చించారు.

# పింఛన్ సొమ్మును వినియోగించుకోవాలి

**ఎమ్మెల్యే కొండయ్య**


వృద్ధురాలికి పింఛన్ డబ్బులను అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

వేటపాలెం(చీరాల), డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులు పెన్షన్ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య సూచించారు. మండల పరిధిలోని ఆమోదగిరిపట్నంలో మంగళవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పలువురికి పెన్షన్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు చెప్పిన ప్రతి ఒక్క మాటనూ అములు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

### అద్దంకిలో 96శాతం

అద్దంకి : అద్దంకి మున్సిపాలిటీ పరిధిలో మంగళవా రం 96 శాతం పింఛన్‌ల పంపిణీ జరిగింది. వైస్ చైర్మన్ దేసు పద్మేష్, కౌన్సిలర్‌లు అత్తులూరి రమేష్‌బాబు, కంపా రజని, మాగులూరి తిరుపతమ్మ, కొమ్మాల పాటి సుధీర్, గుంటూరు విజయలక్ష్మి మాధవరావు, ఏజెండ్ల నాగరాజు తదితరులు తమ పరిధిలో పింఛన్ ల పంపిణీ పర్యవేక్షించారు. అద్దంకి మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 3865 మందికి పింఛన్‌లను పంపిణీ చేయాల్సి ఉండగా మంగళవారం 3720 మందికి పంపిణీ చేసినట్లు కమిషనర్ రవీంద్ర తెలిపారు.

### మండలంలో 94.2 శాతం

పంగులూరు : మండలంలో మంగళవారం 94.2 శాతం పింఛన్‌లను పంపిణీ చేశారు. మొత్తం 7836 మందికి 3 కోట్ల 22 లక్షల 75 వేల 500 రూపాయలను పంపిణీ చేయాల్సి ఉండగా 7.383 మందికి 3 కోట్ల 2 లక్షల 19 వేల 500 రూపాయల పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. మండలంలో నవంబరులో భర్తను కోల్పోయిన మహిళలకు 112 వితంతు పింఛన్‌లు మంజూరైనట్లు ఎంపీడీవో స్వరూపారాణి తెలిపారు.

చినగంజాం : మండల పరిధిలో జరుగుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఎంపీడీవో ఏ.శ్రీనివాసమూర్తి పరిశీలించారు. చినగంజాం, కడవకుదురు, మున్నంవారిపాలెం, కొత్తపాలెం, రాజుబంగారుపాలెం, సోపిరాల తదితర గ్రామాల్లో జరుగుతున్న పెన్షన్ పంపిణీని ఆయన పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. మండల పరిధిలో 5885 మంది పెన్షన్‌దారులకు గాను 5630 మందికి పెన్షన్ పంపిణీ చేసి 96శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి బుధ, గురువారాల్లో అందజేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

# విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత


ప్రదర్శనను తిలకిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో

అద్దంకిటౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు సైన్స్ పరిశోధనలపట్ల ఆశక్తిని పెంచుకుని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీడీవో బత్తిని సింగయ్య అన్నారు. మంగళవారం అద్దంకిలోని శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎంపీడీవో ముఖ్య అతిథిగా ప్రారంభించారు. మొత్తం 15 ఉన్నత పాఠశాల విద్యార్థులు 30 పరిశోధనలను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో బీ సుధాకరరావు, హెచ్ఎం వీ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంకొల్లు : విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన మంగళవారం జరిగింది. మండలంలోని 7 ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. పరిశీలించిన న్యాయనిర్ణేతలు విశ్రాంత ఎంఈవో జయరాజు, విశ్రాంత సైన్సు ఉపాధ్యాయుడు మేడూరి సత్యనారాయణ పలు ప్రాజెక్టులను జిల్లా స్థాయిలో జరగనున్న ప్రదర్శనలకు ఎంపిక చేశారు. పావులూరు హైస్కూల్ జి.వైష్ణవి, ఇంకొల్లు హైస్కూల్ కె.శాంతి, ఏ.శారిబాబు జిల్లా స్థాయి ప్రదర్శనకు అర్హత పొందినట్లు ఎంఈవో ఏ శ్రీనివాసరావు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చినగంజాం : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్సు ప్రయోగాలు దోహదపడతాయని తహసీల్దార్ జె.ప్రభాకరరావు, ఎంపీడీవో ఏ.శ్రీనివాసమూర్తి అన్నారు. కడవకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన మంగళవారం నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శలను తహసీల్దార్, ఎంపీడీవోలు సందర్శించి పరిశీలించారు. విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో మండల పరిధిలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, రెండు ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నట్లు కడవకుదురు జడ్పీ పాఠశాల హెచ్.ఎం. కుర్రా రామారావు తెలిపారు. వ్యక్తిగత విభాగంలో చినగంజాం జడ్పీ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని గుమ్మడి అమృతవర్షిని ప్రదర్శించిన సోలార్ బయ్యర్‌కు, ఉపాధ్యాయుల విభాగంలో అదే పాఠశాలకు చెందిన సీహెచ్.సుబ్బారావుకు సెల్‌ఫోన్ వలన ఉపయోగాలు, నష్టాలు అనే ప్రయోగానికి, విద్యార్థుల బృందం విభాగంలో కడవకుదురు జడ్పీ పాఠశాల 9వ తరగతికి చెందిన విద్యార్థులు కే.తుషారా, షేక్ సాయిప్రసన్న ప్రదర్శించిన సౌర చంద్ర గ్రహణం ప్రదర్శన ప్రథమ స్థానంలో నిలిచి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో ఎస్.కోటేశ్వరరావు తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయుడు సుబ్బారావు, విద్యార్థిని అమృతవర్షినిని చినగంజాం జడ్పీ పాఠశాల హెచ్ఎం డి.రత్నకుమారి, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో-1 బీ అజయ్‌బాబు, మండల సైన్స్ ఎగ్జిబిషన్ కోఆర్డినేటర్ షణ్ముఖం, సైన్సు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యద్దనపూడి : యద్దనపూడి జడ్పీ హైస్కూల్లో మంగళవారం మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో మండలంలోని 5 పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వాటిలో వ్యక్తిగతంగా యనమదల ప్రాథమికోన్నతపాఠశాలకు చెందిన కే కార్తీక్, వై.మేఘన ప్రథమ ద్వితీయ బహుమతులను సాధించారు. అదేవిధంగా జాగర్లమూడి హైస్కూల్‌కు చెందిన సందిప్ తృతీయబహుమతిని గెలుచుకున్నారు. ఇంకా గ్రూప్ ప్రదర్శనలో గురుకుల పాఠశాల విద్యార్థిని ప్రమీల ప్రథమ స్థానాన్ని, యద్దనపూడి హైస్కూల్‌కు చెందిన కీర్తన ద్వితీయ స్థానాన్ని పొందారు. ఎంఈవో గోపి, దేవేంద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నీవులేని లోకంలో నేనుండలేను!

- భార్య చనిపోయిన కొద్ది రోజులకే రైలు కిందపడిన భర్త
- ఆసుపత్రిలో తరలించగా చికిత్స పొందుతూ మృతి


వెంకటేశ్వర్లు (ఫైల్)

చీరాలటౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఇంతకాలం వారిద్దరూ కలిసిమెలిసి అన్యోన్యంగా ఉన్నారు. ఇద్దరు కుమార్తెలకు జన్మనిచ్చి బాధ్యతలు తీర్చుకున్నారు. అయితే విధి వారిని వయోపా్రయం కారణంగా వేరు చేసింది. ఇటీవల అనారోగ్యంతో భార్య మృతి చెందారు. ఆమెలేని లోకం ఊహించుకోలేని భర్త కూడా ఆత్మహత్యకు పాల్పడి భార్య వద్దకు చేరారు. ఈ హృదయ విదారకర ఘటన మంగళవారం చీరాల పరిధిలో చోటుచేసుకుంది. వారి కుమార్తె తెలిపిన వివరాల ప్రకారం.. పేరాల గొల్లపాలెంకు చెందిన తాడికొండ వెంకటేశ్వర్లు(84), అంజమ్మ దంపతులు వీరికి ఇరువురు కుమార్తెలు. వివాహాలు జరిగాయి. కుమార్తెలు బాధ్య బాధ్యతలు తీర్చాక ఇంట్లో ఒకరికొకరు తోడుగా ఉంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే మారుతున్న పరిస్థితుల కారణంగా భార్య అంజమ్మ అనారోగ్యంతో కొంత కాలంగా బాధ పడుతుంది. అప్పటి నుంచే వెంకటేశ్వర్లు కొంత మనోవేదనకు గురయ్యారు. ఈక్రమంలో ఈనెల 16న ఆమె మృతి చెందారు. అయితే గత ఆదివారంతో కార్యక్రమాలు ముగియడంతో ఒంటరిగా తండ్రిని ఉంచలేక చీరాల్లోనే నివాసముంటున్న ఓ కుమార్తె తన కుమారుడిని రోజూ రాత్రి తండ్రి వద్దకు పంపుతోంది. భార్య లేకపోవడం, మరోవైపు కుటుంబానికి భారం కాకూడదని భావించిన తండ్రి వెంకటేశ్వర్లు మంగళవారం మధ్యాహ్నం చీరాల ఆర్వోబీ వంతెన వద్ద రైలు కింద పడి ఆత్మహత్యకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది కొనఊపిరితో ఉన్న వెంకటేశ్వర్లును చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈమేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.



# ఆంధ్రజ్యోతి

బుధవారం 1, జనవరి 2025 బాపట్ల 4 పేజీలు





## అందరివాడు

ఘనాపాటి గొట్టిపాటి అనగానే నిన్నటి తరానికి గుర్తుకొచ్చే పేరు దివంగత గొట్టిపాటి హనుమంతరావు.. నేడు అందరివాడు అంటే ఠక్కున ప్రజలు చెప్పేపేరు మంత్రి గొట్టిపాటి రవికుమార్. రెండు దశాబ్దాలుగా రవికుమార్ రాజకీయంగా వ్యవహరించిన తీరే అందుకు కారణమని చెప్పుకోవచ్చు. ఒకటి.. రెండు.. మూడు సార్లు కాదు, వరుసగా ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయాన్ని సాధించినా ఎటువంటి దర్పం ప్రదర్శించకపోవడం, పాలనా తీరుతో ప్రజల మన్ననలు అందుకోవడం ఆయన ప్రత్యేకత. ప్రస్తుతం రవికుమార్ ప్రాతినిథ్యం వహిస్తున్న అద్దంకి నియోజకవర్గంలో ఆయన కాలుమోపని గడప, పలుకరించని సామాన్యులు ఉండరంటే అతిశయోక్తి కాదు. కుటుంబపరమైన కక్షలు, కార్పణ్యాలకు దూరమైన వారు మినహా అందరూ ఆయన పలకరింపు అందుకున్న వారే. ఏ ఇంటికి కష్టమొచ్చినా, ఎవరికి ఇబ్బంది ఎదురైనా నేనున్నానంటూ వ్యక్తిగతంగానూ, ప్రభుత్వపరంగానూ చేయూతనివ్వడం ఆయన శైలి. ప్రస్తుతం మంత్రిగా హోదా పెరిగినప్పటికీ అదేతరహా జీవన శైలితో ముందుకు సాగుతున్నారు. తాను ప్రాతినిథ్యం వహిస్తున్న విద్యుత్‌శాఖలో అనేక మార్పులు తెచ్చారు. విద్యుదాఘాతానికి గురైన బాధిత కుటుంబాలకు ఆగమేఘాలపై రూ.5లక్షల పరిహారాన్ని అందించేలా చర్యలు తీసుకున్నారు. వరద బాధిత ప్రాంతాల్లో పనిచేస్తూ మృతి చెందిన విద్యుత్ శాఖ ఉద్యోగి కుటుంబానికి రూ.30లక్షలకుపైగా పరిహారాన్ని అందించి ఆశాఖ ఉద్యోగులకు భరోసా కల్పించారు. నిరాడంబరంగా ఉంటూ నిజాయితీగా నడుచుకుంటూ విద్యుత్‌శాఖ నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సైతం రవికుమార్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఇటు ప్రభుత్వంలోనూ, అటు పార్టీలోనూ ప్రోత్సహిస్తున్నారు. అందుకే ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు పెద్దఎత్తున ప్రజానీకం సిద్ధమైంది.



# సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గొట్టిపాటి కృషి

**సదస్సుల్లో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి**



అర్జీలు తీసుకుంటున్న విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : భూసమస్యలతోపాటు సాధారణ సమస్యలు సైతం లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు మంత్రి రవికుమార్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. ప్రతి గ్రామంలో నిర్వహించే సదస్సుల్లో పాల్గొని ప్రజలు ఇచ్చే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తున్నారు. కొందరు చెప్పే వ్యక్తిగత సమస్యలను ఓపిగ్గా విని తక్షణ పరిష్కారానికి మార్గాలు చూపెడుతున్నారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రజలను ఆప్యాయతతో పలకరించడమేగాక సమస్యలను సావధానంగా తెలుసుకుంటున్నారు. అందులో భాగంగా ఇటీవల పలు గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో మంత్రి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా సందర్భాల్లో రవికుమార్ మాట్లాడుతూ అవినీతికి తావులేకుండా అవకతవకలకు జరగకుండా పాలన సాగించటమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామాలలో జరిగే రెవెన్యూ సదస్సులో వచ్చే ప్రతి అర్జీనీ నమోదు చేసి పరిష్కరించాలని అధికారులను ఆదేశిస్తున్నారు. చిన్న సమస్యే కదా అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్‌లో జటిలమవుతాయని సున్నితంగా హెచ్చరికలు జారీ చేశారు. వీఆర్వోలు నిబద్ధతతో పనిచేసి సమస్యలను పరిష్కరించాలని చెబుతున్నారు. గత ప్రభుత్వం నిర్వహించిన రీసర్వేలో పలు సమస్యలు తలెత్తాయని, వాటిని సరిదిద్దాలని ఆదేశిస్తున్నారు. నిషేధిత జాబితాలో కొన్ని రకాల భూములు, దేవదాయ శాఖ భూములుగా నమోదయ్యాయని, ఆ విషయంలో రెవెన్యూ, దేవదాయశాఖ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు సమన్వయంతో పనిచేసి పరిష్కరించాలని చెబుతున్నారు. విజయవాడ-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణం సమయంలో భూమికి, అందులో ఉన్న పంటలకు పరిహారం ఇచ్చిన తరువాతే రోడ్డు నిర్మాణం చేసుకోనివ్వాలని అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన రైతులకు సూచించారు. ఊటబావులు, గుండ్లకమ్మ బ్రిడ్జి వద్ద ఇసుక తవ్వకాలు చేయకుండా చర్యలు చేపట్టాలన్నారు.

# జాతీయ పోటీలకు ఖోఖో జట్టు ఎంపిక



ఎంపికయిన క్రీడాకారులతో క్రీడాధికారులు

పంగులూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : 38వ జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొనే రాష్ట్ర ఖోఖో పురుషుల జట్టు మంగళవారం పంగులూరులో ఎంపికైంది. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి 37 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వారిలో 25 మందిని క్రీడాధికారులు ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో పంగులూరు ఎంఎస్ఆర్ అండ్ బీఎస్ఎం జూనియర్ కళాశాలలో ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో ఈ ఎంపిక కార్యక్రమం జరిగింది. ఎంపికకు పరిశీలకులుగా నెల్లూరు డీఎస్‌డీవో కేకే యతిరాజు, ప్రకాశం జిల్లా ఖోఖో కోచ్ డీఎల్‌రెడ్డి, కార్యదర్శి బి.కాశీవిశ్వనాథరెడ్డి, గుంటూరు జిల్లా కోశాధికారి పీడీ ఎం.వెంకటేశ్వర్లు, కె.హనుమంతరావు, రైల్వే క్రీడాకారుడు కె.శ్రీనివాసరావు పాల్గొని జట్టుకు క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులకు 1వ తేదీ నుంచి పంగులూరు ఎస్ఆర్ఆర్ అకాడమీలో 25వ తేదీ వరకు శిక్షణ ఉంటుందని ఖోఖో అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.సీతారామిరెడ్డి తెలిపారు. ఎంపికైన జట్టు ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఉత్తరాఖండ్‌లో జరిగే 38వ జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఖోఖో అసోసియేషన్ ఛైర్మన్ డాక్టర్ గరటయ్య, గ్రామస్థుల సహకారంతో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీతారామిరెడ్డి తెలిపారు. డీఎల్ రెడ్డి, అప్పారావు కోచ్‌లుగా, కె.శ్రీనివాసరావు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తారని తెలిపారు.

# ఉమ్మడి ప్రకాశం అండర్-12 బాలుర జట్టు ఎంపిక



రావినూతలలో జరుగుతున్న బాలుర జట్టు ఎంపిక పోటీలు

మేదరమెట్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయిలో అండర్-12 బాలుర జట్ల మధ్య జరిగే క్రికెట్ పోటీలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టును మంగళవారం ఎంపిక చేశారు. రావినూతలలోని రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ స్టేడియంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా అండర్-12 బాలుర జట్టు ఎంపికకు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన ఆటగాళ్లను విజయవాడలోని మొగలాపేటలో జనవరి 9 నుంచి జరిగే రాష్ట్రస్థాయి అండర్-12 బాలుర క్రికెట్ పోటీలలో ఇక్కడ ఎంపిక అయిన ఆటగాళ్లు పాల్గొంటారని ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కారుసాల నాగేశ్వరరావు తెలిపారు.

**ఎంపికైన జట్టు ఇదే..**

బి.లోకేష్, కెప్టెన్, ఎం.గగన్, వైస్ కెప్టెన్, ఎం.వర్షిత్, ఎన్. కమాల్ సంజీవ్, కె.సూరజ్, పి.ప్రణీత్, బి.అఖిలేష్, అబ్దుల్ అజీమ్, కె.మనుశ్రీ, బి.రాజా, ఎస్కే ఉస్మాన్, ఎస్కే మొహిద్, ఎస్కే మౌసీ, వి.మనీస్, టి. సుశాంత్ తేజ్, కె.తారకరామా, స్టాండ్ బైగా యు. వెంకటవర్షిత, యు.రోహన్ శివసాయి, వి.విక్కీ, కె.జశ్వంత్ ఎంపిక అయ్యారు. ఈ పోటీలకు సెలక్టర్లుగా పి.చంద్రశేఖర్, శ్రీనివాసరావు, అంపైర్లుగా బాబూరావు, రవి వ్యహరించారు.



అద్దంకి లో నామ్ రోడ్డును కమ్మేసిన మంచు

## అద్దంకిని కమ్మేసిన మంచు

అద్దంకి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : అద్దంకిని మంచు కమ్మేసింది. గత పది రోజులుగా మంచు ఉన్నప్పటికీ సోమ, మంగళవారాల్లో మంచు ఎక్కువగా ఉంది. అర్ధరాత్రి సమయం నుంచే ప్రారంభమైన మంచు ఉదయం సమయానికి ఎక్కువ గా ఉంది. మంచు ఎక్కువగా ఉండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ప్రధానంగా నామ్ రోడ్డులో ప్రయాణించే వాహనాలకు ముందు వెళ్లే వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కనిపించని పరిస్థితి ఏర్పడింది. ఇక సింగిల్ రోడ్డులలో వాహనచోదకులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడింది.

## ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి

**మంత్రి గొట్టిపాటి**

అద్దంకి, డిసెంబరు (ఆంధ్రజ్యోతి) : నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రాష్ట్ర ప్రజలకు మంత్రి రవికుమార్ నూతన సం వత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆనందంగా సుఖ సంతోషాలతో, సిరసంపదలతో వర్ధిల్లాలని అన్నారు. కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో కొత్త అవకాశాలను అన్వేషించి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. నవ్యాంధ్రప్రదేశ్‌తో పాటు ప్రజలు అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో అధికార పగ్గాలు చేపట్టిన కూట మి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తుందన్నారు. 2025 నూతన సంవత్సర వేడుకలను ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మంత్రి గొట్టిపాటి కోరారు.

**2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి**

అద్దంకి పట్టణ తెలుగు యువత ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఉదయం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చిలకలూరిపేటలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అద్దంకి పట్టణ టీడీపీ నేతలు కాకాని అశోక్, వడ్డవల్లి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల పక్షాన గళమెత్తిన దాశరథి కవితలు

అద్దంకిటౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : దాశరథి మహాకవి రచనలు అసమాన సౌందర్యంతో ప్రకాశిస్తాయని, ఆ కవితలన్నీ ప్రజల ప్రక్షాన గళమెత్తుతాయని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం స్థానిక కమ రేశ్వరస్వామి ఆలయంలో సృజన సాహిత్య సమావేశం అన్నమనేని వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. తొలుత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నివాళులర్పించారు. అనంతరం ప్రముఖ అభ్యుదయ కవులు దాశరధి, ఆవంత్స సోమసుందర్ శత జయంతిని పురస్కరించుకొని సమావేశంలో పలువురు వక్తలు ప్రసంగించారు. కార్యక్రమంలో షేక్ మహమ్మద్ రఫీ, నిమ్మరాజు నాగేశ్వరరావు, కె. అనిలకుమార సూరి, పాలపర్తి జ్యోతిష్మతి పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే మద్యం విక్రయించాలి

పర్చూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ నిబంధనల మేరకే మద్యం విక్రయాలను నిర్వహించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని బాపట్ల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జి.దేవదత్తు సూచించారు. మంగళవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో మద్యం దుకాణ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్చూరు స్టేషన్ పరిధిలో మొత్తం 149 కేసులు నమోదు చేసి 151 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వర్లు, సీఐ ఎం.భుజంగరావు పాల్గొన్నారు.










రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు...
నూతన సంవత్సర శుభాకాంక్షలు
నిరంతర శ్రామికుడు, మంచి మనిషి
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
2025 నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
పోగుల సుబ్బారావు
మాజీ ఎంపీపీ, వైదన, బల్లికురవ మండలం
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
Wish you a Happy New Year
ఆదర్శనేత, డైనమిక్ లీడర్,
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
ఇవే మా 2025 నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...
ధూళిపాళ్ల రామగోవిందు
టీడీపీ సీనియర్ నాయకులు, కొండాయపాలెం
నూతన సంవత్సర శుభాకాంక్షలు
మా డైనమిక్ లీడర్, పేదల పెన్నిధి,
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
గొట్టిపాటి లక్ష్మయ్య
మండల టీడీపీ మాజీ అధ్యక్షులు, బల్లికురవ
Wish you a Happy New Year
పేదల పెన్నిధి, ఆదర్శనేత,
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
పుచ్చకాయల సుబ్బరామయ్య
టీడీపీ నాయకులు, గుంటుపల్లి
నూతన సంవత్సర శుభాకాంక్షలు
ప్రజల కోసం, ప్రజల పక్షాన నిరంతరం శ్రమిస్తున్న
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
దూళిపాళ్ళ బుల్లిరామయ్య
సర్పంచ్, నక్కబొక్కలపాడు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
ముక్కు సూటిగా మాట్లాడే వ్యక్తిత్వం, నిరంతరం
శ్రమిస్తున్న ప్రజా నాయకుడు,
నిరంతర శ్రామికుడు, మంచి మనిషి
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
నూతన సంవత్సర శుభాకాంక్షలు...
ఇప్పల అంజిరెడ్డి
మాజీ సొసైటీ అధ్యక్షులు, కూకట్లపల్లి
నూతన సంవత్సర శుభాకాంక్షలు
పేదల పెన్నిధి, ఆదర్శ నేత, ప్రజా శ్రేయస్సు కోసం
నిరంతరం పరితపించే ప్రజానాయకుడు,
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
మరియు నియోజకవర్గ ప్రజలకు
2025 నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
గొట్టిపాటి మారుతిబాబు
టీడీపీ నాయకులు, గుదేవారిపాలెం, పీసీపల్లి మండలం
నూతన సంవత్సర శుభాకాంక్షలు
అపర భగీరథుడు, ఆదర్శ నేత, పేదల పెన్నిధి
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
మక్కెన స్వాములు
టిడిపి నాయకులు, గొర్రెపాడు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
ఆదర్శనాయకుడు, స్నేహశీలి,
విద్యుత్‌శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
మరియు నియోజకవర్గ ప్రజలకు
2025 నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
తిరుమలశెట్టి సూబ్బారావు
మాజీ ఉప సర్పంచ్, వైదన
నూతన సంవత్సర శుభాకాంక్షలు
రాజకీయాలలో మకుటంలేని మహారాజు
అద్దంకి శాసనసభ్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
ఇవే మా 2025 నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
దద్దాల అంజయ్య
టీడీపీ నాయకులు, అంబడిపూడి
నూతన సంవత్సర శుభాకాంక్షలు
ప్రజాభిమాన నేత, రైతు బాంధవుడు,
యంగ్ డైనమిక్ లీడర్,
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
అమరనేని లక్ష్మీ రమేష్‌బాబు
సర్పంచ్, కె.రాజుపాలెం
నూతన సంవత్సర శుభాకాంక్షలు
ఆదర్శనేత, పేదల పెన్నిధి, నిరంతర శ్రామికుడు,
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
చెరుకూరి అంజయ్య
మాజీ సర్పంచ్, గంగపాలెం
నూతన సంవత్సర శుభాకాంక్షలు
ఆత్మీయ ఆదర్శనేత, మా ప్రియతమ
నాయకులు, విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
2025 నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
ముంద్రు చినదానయ్య
సర్పంచ్, గొర్రెపాడు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
అద్దంకి అభివృద్ధి ప్రధాత,
విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి,
ఇవే మా 2025 నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...
కల్లూరి రమేష్
నీటి సంఘం అధ్యక్షులు, గొర్రెపాడు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
ఆదర్శనేత, అభివృద్ధి ప్రధాత, ప్రజా సమస్యల పరిష్కారం కోసం
నిరంతర శ్రామికుడు, మంచి మనిషి
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
మిరియాల నారాయణ
టీడీపీ నాయకులు, గొర్రెపాడు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
నేటితరం నేత, భవిష్యత్ అభివృద్ధి ప్రధాత
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
ఇవే మా 2025 నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...
ముత్తినేని సుబ్బారావు
రేషన్ డీలర్, నక్కబొక్కలపాడు
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు...
నూతన సంవత్సర శుభాకాంక్షలు
అద్దంకి అభివృద్ధి ప్రధాత,
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి,
ఇవే మా 2025
నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
అమరనేని అంజనాదేవి కాశీవిశ్వనాధం
మాజీ సర్పంచ్, ఉప్పుమాగులూరు, బల్లికురవ (మం)
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
2025
Happy New Year
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
ఆదర్శనాయకుడు, స్నేహశీలి,
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
మరియు నియోజకవర్గ ప్రజలకు
2025 నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
కోట స్వప్న శ్రీనివాసరావు
మాజీ సర్పంచ్, కొప్పెరపాలెం, బల్లికురవ(మం)
Wish you a Happy New Year
అద్దంకి నియోజకవర్గంలో
అలుపెరుగని యోధుడు.
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవన్న కు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
దూళిపాళ్ళ నాగమల్లేశ్వరి వెంకట్రామయ్య
సాయి కృష్ణ గ్రానైట్స్, నక్కబొక్కలపాడు
బల్లికురవ మండలం
నూతన సంవత్సర శుభాకాంక్షలు
ఆదర్శ నాయకులు, స్నేహశీలి,
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
మరియు నియోజకవర్గ ప్రజలకు
2025 నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
మైలా కుసుమకుమారి
సర్పంచ్, అంబడిపూడి
నూతన సంవత్సర శుభాకాంక్షలు
మా అభిమాన నేత, యంగ్ డైనమిక్ లీడర్,
నియోజకవర్గ అభివృద్ధిప్రదాత
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
2025 నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
కొండేటి ఇజ్రాయిల్
మండల పార్టీ అధ్యక్షులు, సూరేపల్లి
నూతన సంవత్సర శుభాకాంక్షలు
పేదల పెన్నిధి, బడుగు బలహీనవర్గాల
ఆశాజ్యోతి, విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
2025 నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
చింతల అమరనాధ్
టీడీపీ నాయకులు, వల్లాపల్లి
నూతన సంవత్సర శుభాకాంక్షలు
ఆత్మీయ ఆదర్శనేత, మా ప్రియతమ
నాయకులు, విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
2025 నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
మామిళ్లపల్లి ప్రవీణ్‌కుమార్
మాజీ సర్పంచ్, వెలమావారిపాలెం
నూతన సంవత్సర శుభాకాంక్షలు
నేటితరం నేత, భవిష్యత్ అభివృద్ధి ప్రధాత
విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
ఇవే మా 2025 నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
దేవినేని నరేంద్ర
టీడీపీ నాయకులు, ఉప్పుమాగులూరు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
ఆదర్శనాయకుడు, స్నేహశీలి,
విద్యుత్‌శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
మరియు నియోజకవర్గ ప్రజలకు
2025 నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
పెంట్రాల ఆంజనేయులు
టీడీపీ నాయకులు, కొత్తూరు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
రాజకీయాలలో మకుటంలేని మహారాజు
అద్దంకి శాసనసభ్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
ఇవే మా 2025 నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
కక్కెర సుబ్బారావు
నీటి సంఘం అధ్యక్షులు, డి.సి. వైస్ చైర్మన్, ఉప్పుమాగులూరు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
ఆదర్శనేత, పేదల పెన్నిధి, నిరంతర శ్రామికుడు,
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
చావల నాగేశ్వరరావు
నీటి సంఘం అధ్యక్షులు, సోమవరప్పాడు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
ఆత్మీయ ఆదర్శనేత, మా ప్రియతమ
నాయకులు, విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
2025 నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
గుంజి సుబ్బారావు
టీడీపీ నాయకులు, కొణిదెన
నూతన సంవత్సర శుభాకాంక్షలు
ఆదర్శనేత, అభివృద్ధి ప్రధాత, ప్రజా సమస్యల పరిష్కారం కోసం
నిరంతర శ్రామికుడు, మంచి మనిషి
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
జూపల్లి రాఘవరావు
సర్పంచ్, మల్లాయపాలెం
నూతన సంవత్సర శుభాకాంక్షలు
అద్దంకి అభివృద్ధి ప్రధాత,
విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి,
ఇవే మా 2025 నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...
పిన్నిటి నాగరాజు
టీడీపీ నాయకులు, ఉప్పుమాగులూరు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
ప్రజాభిమాన నేత, రైతు బాంధవుడు,
యంగ్ డైనమిక్ లీడర్,
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
తన్నీరు ఏడుకొండలు
మాజీ జడ్‌పిటిసి సభ్యులు, కొణిదెన
నూతన సంవత్సర శుభాకాంక్షలు
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
ఇవే మా 2025 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...
ఉప్పుమాగులూరి శాంతి-చినపేరయ్య
సర్పంచ్, ఉప్పుమాగులూరు
వంటేరి మరియమ్మ - రవి
ఎంపీటీసీ సభ్యులు, ఉప్పుమాగులూరు